గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
Gtv GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక


ప్రతి క్షణం ప్రజల కోసం...



హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 233, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, మంగళవారం - 01 - అక్టోబర్ - 2024

PUBLISHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## భారీ వరదలు.. 112 మంది మృతి..


2

కొట్టుకుపోయిన వందలాది మంది!

ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది

అన్ని పరీక్షలను వాయిదా వేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

## బియ్యం ఎగుమతులపై పరిమితులను తొలగించిన భారత్

భారత్ నిర్ణయంతో ఊపిరి పీల్చుకున్న ప్రపంచ దేశాలు!

ప్రపంచంలో అతిపెద్ద ఎగుమతిదారు

ఈ దేశాలపై ఆధారపడటం పెరిగింది


2

## నేటి నుంచి అద్భుత దృశ్యం


2

పీటీ5 గ్రహశకలం భూమి చుట్టూ ప్రదక్షిణ

రెండో చందమామ..

చిన్నగా ఉండటం వల్ల కళ్లతో కానీ.. చిన్న టెలిస్కోప్‌తో గానీ చూడలేము

'తెలంగాణ దర్శిని' పేరుతో

## కొత్త కార్యక్రమం


2లో

విద్యార్థులకు సర్కార్ గుడ్ న్యూస్..

చారిత్రక కట్టడాలు ఉచితంగా సందర్శించే అవకాశం..

5 నుంచి 8వ తరగతి విద్యార్థులకు 20-30 కిలోమీటర్ల పరిధిలో రోజు పర్యటనలు

స్థానిక చరిత్ర, సంస్కృతి, శిల్ప సంపదను తెలుసుకునే అవకాశాన్ని కల్పిస్తుంది

# కేబిఆర్ పార్క్ చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్!

భాగ్యనగర వాసులకు గుడ్‌న్యూస్..

రెండు విడతల్లో 826 కోట్ల రూపాయలతో 6 జంక్షన్ల అభివృద్ధికి ప్లాన్ సిద్ధం




హైదరాబాద్ కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ కష్టాలకు చెక్

హైదరాబాద్ : హైదరాబాద్ కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు కీలక నిర్ణయం తీసుకుంది రేవంత్ సర్కార్. కేబీఆర్ పార్క్ చుట్టూ ఆరు జంక్షన్ల అభివృద్ధికి ఆమోదం తెలిపింది. రెండు విడతల్లో 826 కోట్ల రూపాయలతో 6 జంక్షన్ల అభివృద్ధికి ప్లాన్ సిద్ధం చేసింది




అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో చిక్కుకున్న వ్యోమగామి సునీత విలియమ్స్‌ను వెనక్కి తీసుకొచ్చేందుకు నాసా–స్పేస్ఎక్స్ మిషన్ బయలుదేరింది. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా)కు చెందిన క్రూ–9 వ్యోమగాములు నిక్‌హాగ్ (కమాండర్), రోస్‌కోమోస్ కాస్మోనాట్ అలెగ్జాండర్ గోర్బునోవ్ (మిషన్ స్పెషలిస్ట్)లతో ఆదివారం ఐఎస్ఎస్‌కు బయలుదేరింది. ఫ్లోరిడాలోని కేప్‌కెనావెరల్ నుంచి నింగికి ఎగసిన స్పేస్ఎక్స్ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ ఆ తర్వాత విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశించింది. ప్రస్తుతం అది ఐఎస్ఎస్ దారిలో ఉందని, ఐదు నెలల సైన్స్ మిషన్ కోసం వెళ్లిన కొత్త వ్యోమగాములు ఆదివారం ఆర్బిటింగ్ ల్యాబ్‌కు చేరుకున్నారని ఎక్స్ ద్వారా నాసా వెల్లడించింది. భారతీయ కాలమానం ప్రకారం నేటి మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో ఐఎస్–ఎస్‌తో స్పేస్‌క్రాఫ్ట్ డాకింగ్ అవుతుంది. సునీత విలియమ్స్, బారీ విల్‌మోర్ ఇందులోనే వచ్చే ఏడాది ఫిబ్రవరిలో భారత్ చేరుకుంటారు. నిజానికి ఈ మిషన్ ప్రయోగం గురువారమే చేపట్టాల్సి ఉండగా అమెరికాలో బీభత్సం సృష్టిస్తున్న తుపాను కారణంగా వాయిదా పడింది. సునీత విలియమ్స్, విల్‌మోర్ ఇద్దరూ కేవలం ఎనిమిది రోజుల కోసమే ఐఎస్–ఎస్‌కు చేరుకున్నారు. అయితే, వారిని తీసుకెళ్లిన బోయింగ్ స్టార్‌లైనర్‌లో సాంకేతిక లోపాల కారణంగా, మానవ ప్రయాణానికి అనుకూలంగా లేకపోవడంతో వారిని అక్కడే వదిలేసి వెనక్కి వచ్చింది. దీంతో జూన్ 5 నుంచి వారు అక్కడే గడుపుతున్నారు.

# సుప్రీంకోర్టుకు చేరిన తిరుమల లడ్డు వ్యవహారం..

పిటిషన్లు ఎవరెవరు వేశారంటే..?

శాంపిళ్లను ల్యాబ్ టెస్టింగ్ ఏజెన్సీ సేకరించిందా?

తిరస్కరించిన ట్యాంకర్ నుంచి శాంపిళ్లను సేకరించారా లేక ప్రసాదంలో వినియోగించిన నెయ్యి నుంచి శాంపిళ్లను సేకరించారా?

కల్తీ నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్ట్ సంస్థ ఏది?

సరఫరా చేస్తున్న నెయ్యిని పరీక్షించి కల్తీ జరిగిందని టీటీడీ ఎప్పుడు గుర్తించింది?

టీటీడీకి సరఫరా చేస్తున్న నెయ్యిలో కల్తీ జరిగిందన్న ల్యాబ్ రిపోర్టులను విడుదల చేయడంలో రాజకీయ జోక్యం అనుమతించదగినదా?




తిరుపతి: కలియుగ దైవంగా ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రపంచవ్యాప్తంగా భక్తులున్నారు. నిత్యం కోట్లాది రూపాయలు విలువ చేసే కానుకలు ఆయనకు అందుతూ ఉంటాయి. అత్యంత ఆదాయం కలిగిన ఆలయాల్లో తిరుమల మొదటి స్థానంలో ఉంటుందని చెప్పొచ్చు. వీటన్నింటికీ మించి స్వామివారి 'ప్రసాదం' లడ్డుకు ఎంతో విశిష్టత, ప్రాధాన్యత ఉంది. సామాన్యుడి నుంచి ప్రధాన మంత్రి వరకు ఈ లడ్డు ప్రసాదం కోసం వెంపర్లాడుతూ ఉంటారంటే అతిశయోక్తి కాదు..! మిగతా..2లో


2లో

దేవరగట్టు కర్రల సమరానికి

## మూహూర్తం ఖరారు..!

విజయదశమి పండుగ నాడు అర్ధరాత్రి దేవరగట్టులో కర్రల సమరం

ఏయే రోజున ఎలా ఉండనుంది..?

దసరా పండుగ రోజు 12వ తేది రాత్రి బన్ని ఉత్సవం కర్రల సమరం

దేవరగట్టులో జరిగే బన్ని ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు ఆలయ కమిటీ



అంతం కాదిది

## ఆరంభం..!

- ఇజ్రాయెల్ వర్సెస్ హిజ్బుల్లా..
- నస్రల్లా ఖతంతో పశ్చిమాసియాలో అల్లకల్లోలం..
- రోజుకో హిజ్బుల్ కమాండర్‌ని లేపేస్తూ వచ్చిన ఇజ్రాయెల్
- ఈసారి హిజ్బుల్లాను కోలుకోలేని దెబ్బ

# స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ఎట్ ద రేట్ ఆఫ్ 2047

- బాబు మార్క్ విజన్ 2047...
- బాబు అప్పట్లో కొత్త రకం స్లోగన్ తో జనంలో పాపులర్
- దశాబ్దాల అభివృద్ధిని ముందే చూసే మేధావి
- స్వర్ణ ఆంధ్ర సాధనకు ప్రజల నుంచి సూచనలు ఆహ్వానిస్తున్నట్లు ఆయన వెల్లడించారు



అమరావతి: చంద్రబాబు అంటే ఉమ్మడి ఏపీలో వినిపించే నినాదం ఒకటి ఉంది. అదే విజన్ 2020. ఆ విధంగా బాబు అప్పట్లో కొత్త రకం స్లోగన్ తో జనంలో పాపులర్ అయ్యారు. ఆయన దార్శనికుడు, దశాబ్దాల అభివృద్ధిని ముందే చూసే మేధావి అని ఆ నినాదంతోనే పేరు వచ్చింది చిత్రమేంటి అంటే బాబు 2004లో ఉమ్మడి ఏపీలో అధికారం కోల్పోయారు. 2014లో విభజిత ఏపీకి సీఎం అయ్యారు. అయిదేళ్ల తరువాత 2020లో ఆయన మాజీ సీఎం గా ఉన్నారు. అలా 2020 నాటికి బాబు విజన్ కంటిన్యూగా సాగిందా అంటే మధ్యలో రాజకీయంగా ఒడుదుడుకుల వల్ల సాగలేదు అనే చెప్పాలి. ఇక చూస్తే బాబు 2024లో సీఎం అయ్యాక కొత్త నినాదం తీసుకున్నారు. మిగతా..2లో


2లో

ఏపీ సర్కార్‌కు

## బొత్స సవాల్

దమ్ముంటే సీబీఐ విచారణ చేయించాలి..

సీఎం చంద్రబాబు మాటలతో వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి

స్వార్థ రాజకీయాలు కోసం సీఎం చంద్రబాబు లడ్డూపై గందరగోళం సృష్టించారు

మాజీ సీఎం జగన్ తిరుపతికి వెళ్తే అడ్డుకున్నారు

## మహిళల కోసం భవిష్యత్తులో మరిన్ని ఆసుపత్రులు..




- స్త్రీల ఆరోగ్యం మెరుగ్గా ఉంచేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికప్పుడు కృషి
- గచ్చిబౌలి స్టేడియం సాక్షిగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించారు
- రొమ్ము క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పింక్ పవర్ రన్ 2024

# భారీ వరదలు.. 112 మంది మృతి..

నేపాల్: నేపాల్‌లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా సంభవించిన వరదలు, అలాగే కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటివరకు 112 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు 60 మందికి పైగా గాయపడ్డారని సమాచారం. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. దీంతో వందలాది మంది గల్లంతయ్యారు. గురువారం నుంచి నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా విపత్తు అధికారులు ఆకస్మిక వరదల హెచ్చరికలు జారీ చేశారు. నేపాల్ పోలీసు డిప్యూటీ అధికార ప్రతినిధి బిశ్వ అధికారి ప్రకారం, వర్షం కారణంగా తీవ్రంగా ప్రభావితమైన ప్రాంతాలలో ఖాట్మండు లోయ ఒకటి. ఇక్కడ ఒక్కటే ఏకంగా 34 మంది మరణించారు. ఇది కాకుండా, చాలా మంది తప్పిపోయారు. వందల కొద్దీ గాయపడ్డారు. ఖాట్మండు వ్యాలీలో 16 మంది అదృశ్యం కాగా, దేశవ్యాప్తంగా తప్పిపోయిన వారి సంఖ్య 100కి పైగా చేరుకుంది. ఇప్పటి వరకు మూడు వేల మందికి పైగా ప్రజలను రక్షించినట్లు నేపాల్ పోలీసు డిప్యూటీ స్పోక్స్‌పర్సన్ బిశ్వా అధికారి తెలిపారు. ఇది కాకుండా వరదలు, కొండచరియలు విరిగిపడటంతో, దేశవ్యాప్తంగా 63 చోట్ల ప్రధాన రహదారులు బ్లాక్ చేయబడ్డాయి. ఇది రవాణా వ్యవస్థను కూడా తీవ్రంగా ప్రభావితం చేసింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, నేపాల్ తాత్కాలిక ప్రధాన మంత్రి, పట్టణాభివృద్ధి మంత్రి ప్రకాష్ మాన్ సింగ్.. హోం మంత్రి, హోం కార్యదర్శి, భద్రతా సంస్థల అధిపతులు ఇంకా ఇతర మంత్రులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్‌లను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. నేపాల్‌లోని అన్ని పాఠశాలలను మూడు రోజుల పాటు మూసివేయాలని, అన్ని పరీక్షలను వాయిదా వేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# బియ్యం ఎగుమతులపై పరిమితులను తొలగించిన భారత్

ఢిల్లీ: బియ్యం ఎగుమతులపై విధించిన చాలా పరిమితులను భారత్ తొలగించింది. 2023లో ఈ ఆంక్షలు విధించారు. రుతుపవనాలు బాగా ఉండడం, ప్రభుత్వ గోదాముల్లో సరిపడా బియ్యం నిల్వ ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఎగుమతిదారు. 2022లో, భారతదేశం ప్రపంచంలోని బియ్యంలో 40% కంటే ఎక్కువ ఎగుమతి చేసింది. మొత్తం 5.54 కోట్ల టన్నులలో ఇది 2.22 కోట్ల టన్నులు. భారతదేశం 140 కంటే ఎక్కువ దేశాలకు బియ్యం ఎగుమతి చేస్తుంది. భారత ప్రభుత్వం ఇతర దేశాలకు వారి ఆహార భద్రత అవసరాలను తీర్చడానికి మరియు వారి ప్రభుత్వాల అభ్యర్థనల ఆధారంగా ఎగుమతులను అనుమతించింది. బాస్మతీయేతర తెల్ల బియ్యం ఎగుమతిపై నిషేధాన్ని శనివారం ప్రభుత్వం ఎత్తివేసింది. అలాగే, దానిపై టన్నుకు %వి% 490 కనీస ధర నిర్ణయించబడింది. దీనికి ఎగుమతి సుంకం నుంచి కూడా మినహాయింపు ఇచ్చారు. దేశీయ సరఫరాను పెంచడానికి జూలై 20, 2023 నుంచి బాస్మతీయేతర తెల్ల బియ్యం ఎగుమతి నిషేధించబడింది. ప్రపంచంలోని తదుపరి నాలుగు అతిపెద్ద ఎగుమతిదారుల ఉమ్మడి ఎగుమతుల కంటే భారతదేశ ఎగుమతులు ఎక్కువగా ఉన్నాయి. వీటిలో థాయిలాండ్, వియత్నాం, పాకిస్థాన్ మరియు అమెరికా ఉన్నాయి. బెనిన్, బంగ్లాదేశ్, అంగోలా, కామెరూన్, జిబౌటి, గినియా, ఐవరీ కోస్ట్, కెన్యా, నేపాల్ భారతదేశం నుంచి బాస్మతీయేతర బియ్యాన్ని కొనుగోలు చేసే ప్రధాన దేశాలు. ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా ప్రధానంగా బాస్మతి బియ్యాన్ని భారతదేశం నుంచి కొనుగోలు చేస్తాయి. విధించిన ఆంక్షల కారణంగా 2023లో భారతదేశ బియ్యం ఎగుమతులు 20% తగ్గి 17.8 మిలియన్ టన్నులకు చేరుకున్నాయి. 2024 మొదటి ఏడు నెలల్లో కూడా, ఎగుమతులు గత సంవత్సరం కంటే నాలుగింట ఒక వంతు తక్కువగా ఉన్నాయి. భారతదేశం యొక్క ఎగుమతులు తగ్గిన కారణంగా.. ఆసియా, ఆఫ్రికన్ కొనుగోలుదారులు థాయిలాండ్, వియత్నాం, పాకిస్థాన్, మయన్మార్ నుంచి బియ్యాన్ని కొనుగోలు చేయవలసి వచ్చింది. పెరిగిన డిమాండ్, పరిమిత సరఫరా కారణంగా.. ఈ దేశాలలో ఎగుమతి ధరలు గత 15 సంవత్సరాలలో అత్యధిక స్థాయికి చేరుకున్నాయి. బాస్మతి కాకుండా తెల్ల బియ్యం (సెమీ మిల్లింగ్ లేదా పూర్తిగా మిల్లింగ్ చేసిన బియ్యం, పాలిష్ చేసినా, చేయకపోయినా) ఎగుమతి విధానాన్ని పరిమితం నుంచి ఉచితంగా సవరించినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డిజిఎఫ్‌టి) శనివారం తెలిపింది. ఇది తక్షణం అమలులో ఉంటుంది.

# నేటి నుంచి అద్భుత దృశ్యం

ఢిల్లీ: సెప్టెంబర్ 29వ తేదీ నుంచి నవంబర్ 25 వరకూ రెండో జాబిల్లి కనిపించనుంది. పీటీ5 గ్రహశకలం భూమి చుట్టూ ప్రదక్షిణ చేయనుంది. ఈ సమయం తర్వాత భూ గురుత్వాకర్షణ నుంచి విడిపోయి, తిరిగి అంతరిక్షంలోకి ఎగిరిపోనుంది ఈ గ్రహశకలం. రెండో చంద్రుడుగా పిలుస్తోన్న పీటీ5 గ్రహశకలం చాలా ఎత్తులో ఉంటాడట. చిన్నగా ఉండటం వల్ల కళ్లతో కానీ.. చిన్న టెలిస్కోప్‌తో గానీ చూడలేమని చెబుతున్నారు. పెద్ద టెలిస్కోప్‌ల ద్వారా మాత్రమే చూడొచ్చని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ గ్రహ శకలం 33 అడుగుల పొడవు.. వెడల్పు 138 అడుగుల వరకు ఉంటుందట. రష్యాలో 2013లో పేలిన గ్రహశకలం కన్నా కాస్త పెద్దదని చెబుతున్నారు. కొందరు దీని వల్ల ఏదైనా నష్టం జరుగుతుందనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అలాంటి ఆందోళనలు అవసరం లేదని సైంటిస్టులు చెబుతున్నారు. దీని ద్వారా కలిగే ముప్పేమీ లేదనీ.. భూమిని ఢీకొట్టే అవకాశం అస్సలు లేదంటున్నారు. సాధారణంగా భూ గురుత్వాకర్షణను తప్పించుకోలేక, కొద్ది కాలం ప్రదక్షిణ చేసే గ్రహ శకలాలను 'మినీ మూన్స్' అంటారు. ఇవి చిన్నగా ఉండటం, అతి వేగంగా కదలటం వల్ల వీటిని గుర్తించటం కష్టం గా ఉంటుందని ఖగోళ శాస్త్రవేత్తలు అంటున్నారు. కొన్నిసార్లు కృత్రిమ వస్తువులు కనిపించినా.. గ్రహశకలాలే అంటూ ఉదంతాలు వచ్చాయి. రాకెట్ల అవశేషాలూ కూడా ఇలానే తలపిస్తుంటాయి. కానీ 2024 పీటీ5 మాత్రం అలాంటిది కాదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఖగోళ వస్తువు అనటంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు. కాగా.. ఆగస్టు 7న.. 2024 పీటీ5ను నాసా శాస్త్రవేత్తలు గుర్తించారు.

# ఏపీ సర్కార్‌కు బొత్స సవాల్

అమరావతి: సీఎం చంద్రబాబు మాటలతో వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శించారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. స్వార్థ రాజకీయాలు కోసం సీఎం చంద్రబాబు లడ్డూపై గందరగోళం సృష్టించినట్లు చెప్పారు. ప్రసాదంపై చంద్రబాబు మాటలను చూసి తనకు జాలేస్తుందని చెప్పారు. చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని మాజీ సీఎం జగన్ తిరుపతికి వెళ్తే అడ్డుకున్నారని మండిపడ్డారు. మళ్లీ ఎవరు నోటీసులు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. లడ్డు కల్తీ జరిగిందా లేదా అని స్వామీజీలు చంద్రబాబు ఇంటి దగ్గర ధర్నా చేయాలన్నారు. తిరుపతి లడ్డూపై చంద్రబాబు ఎందుకు సీబీఐ విచారణ కొరడం లేదని ప్రశ్నించారు. జగన్‌ను తిరుమలకు వెళ్లకుండా అడ్డుకోవడానికి కుట్ర చేసి పక్క రాష్ట్రల నుంచి జనాలను తీసుకువచ్చారని బొత్స పేర్కొన్నారు. లడ్డు వివాదంపై థర్డ్ పార్టీ విచారణ జరిపించాలని చంద్రబాబు ఎందుకు లేఖ రాయడం లేదని ప్రశ్నించారు. చంద్రబాబు చేసింది తప్పు కాబట్టే హైకోర్టు, సుప్రీంకోర్టు, సీబీఐకి విచారణ జరిపించాలని లేఖ రాయలేకపోతున్నట్లు చెప్పారు. సామాన్య భక్తులు ఇబ్బంది పడతారని తిరుపతి పర్యటనపై జగన్ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్లో 4 వేల మంది కార్మికులను తొలగిస్తే దానికి సమాధానం చెప్పే వారు లేరన్నారు. ఎన్నికలకు ముందు స్టీల్ ప్లాంట్ కోసం ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 25 వేల కోట్లు అప్పు చేసినట్లు చెప్పారు. సూపర్ సిక్స్ హామీలు ఎప్పుడు అమలు చేస్తారో బాబు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. వెంకటేశ్వర స్వామి ప్రసాదంతో రాజకీయం చేయడం ధర్మమేనా? అని, దమ్ము ధైర్యం ఉంటే సుప్రీం కోర్టు, హైకోర్టు, సీబీఐలతో విచారణ జరిపించాలని కేంద్రానికి లేఖ రాయాలని సవాల్ విసిరారు. చంద్రబాబు చేసిన తప్పులకు ప్రజలకు శిక్ష వేయవద్దని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

# మహిళల కోసం భవిష్యత్తులో మరిన్ని ఆసుపత్రులు..

హైదరాబాద్: బ్రెస్ట్ క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సుధారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ గచ్చిబౌలిలో పింక్ పవర్ రన్-2024 కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. పింక్ పవర్ రన్ విజేతలకు సీఎం రేవంత్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన మేఘా కృష్ణా రెడ్డి, సుధా రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. స్త్రీల ఆరోగ్యం మెరుగ్గా ఉంచేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికప్పుడు కృషి చేస్తుందన్నారు. స్త్రీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో మరిన్ని హాస్పిటల్స్ ఏర్పాటు చేయబోతున్నామని శుభవార్త చెప్పారు. గచ్చిబౌలి స్టేడియం సాక్షిగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించారని తెలిపారు. బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్నెస్ లో భాగంగా మెయిల్ ఆధ్వర్యంలో సుధా రెడ్డి ఫౌండేషన్ సంయుక్తంగా మారతాన్ నిర్వహించారు. మారతాన్ అనంతరం గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ను బ్రేక్ చేశారు. సీఎం రేవంత్ సమక్షంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ బ్రేక్ చేశారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో పింక్ పవర్ రన్-2024 కార్యక్రమాన్ని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జెండా ఊపి ప్రారంభించారు. 3కే, 5కే మరియు 10కే పరుగులు ఏకకాలంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో సుమారు ఐదు వేల మంది పాల్గొన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించేందుకు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. క్యాన్సర్ మహమ్మారి విజృంభిస్తున్న సంగతి తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ముఖ్యంగా బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడి చనిపోతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. క్యాన్సర్‌పై అవగాహన లేకపోవడం, క్యాన్సర్‌ను ముందుగా గుర్తించకపోవడమే ఇందుకు కారణమని నిపుణులు చెబుతున్నారు. ముందుగా గుర్తిస్తే సరైన చికిత్సతో మహమ్మారిని తరిమికొట్టవచ్చని చెప్పారు. ఈ నేపథ్యంలో రొమ్ము క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పింక్ పవర్ రన్ 2024 నిర్వహించారు.

# దేవరగట్టు కర్రల సమరానికి మూహూర్తం ఖరారు..!

కర్నూలు: దసరా.. పండగను దేశవ్యాప్తంగా ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. కానీ, ఆంధ్రప్రదేశ్‌లోని దేవరగట్టులో మాత్రం దసరా ఉత్సవాలను విభిన్నంగా జరుపుకుంటారు. దసరా ఉత్సవాల్లో భాగంగా ఇక్కడ కర్రల సమరం సాగిస్తారు. పండగ పూట ప్రజలు నెత్తురు చిందిస్తారు. విజయదశమి పండుగ నాడు అర్ధరాత్రి దేవరగట్టులో కర్రల సమరం ఉత్సవంగా జరుగుతుంది. మాత మాళమ్మకు, మల్లేశ్వరునికి కల్యాణం నిర్వహించిన అనంతరం.. కర్రల సమరం జరపడం ఇక్కడ ఆనవాయితీ. ఈ వేడుకలకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు వస్తుంటారు. ప్రతీ ఏటా నిర్వహించే ఈ వేడుకకు చాలా ప్రాధాన్యత ఉంది. ఈ యేడు కూడా హోలాగుంద మండలం దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి దసరా బన్ని ఉత్సవాలకు ముహూర్తం ఖరారు చేశారు వేదపండితులు.

ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. అక్టోబర్ 7వ తేది ఉదయం నెరినికి గ్రామంలో స్వామి వార్ల ఉచ్చవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు, పూజల అనంతరం దేవరగట్టుకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తుల మధ్యలో ఉత్సవ విగ్రహాలు పయనం ఉంటుంది. దేవరగట్టులో పూజల అనంతరం కంకనాధారణం జరుగుతుంది. దసరా పండుగ రోజు 12వ తేది రాత్రి బన్ని ఉత్సవం కర్రల సమరం జరగనుంది.13వతేది ఉదయం ఆలయ పూజారి దైవవాణి కార్యక్రమం నిర్వహిస్తారు. 14 వతేది సాయంత్రం స్వామి వార్ల రథోత్సవం ఉంటుంది. 15 వతేది ఉదయం స్వామి వారి కళ్యాణ కట్ట ముందు గొరవయ్యాల నృత్యాలు. 16 వ తేది కొండ నుంచి ఉత్సవల విగ్రహాలు నెరినికి, తండా, కొత్తపేట గ్రామాల భక్తుల నడుమ ఊరేగిపుగా చేరే కార్యక్రమం. దరసరా సందర్బంగా దేవరగట్టులో జరిగే బన్ని ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు ఆలయ కమిటీ నిర్వాహకులు.

# సుప్రీంకోర్టుకు చేరిన తిరుమల లడ్డు వ్యవహారం..

మొదటి పేజి తరువాయి




స్వచ్ఛమైన ఆవు నెయ్యితో తయారయ్యే ఈ లడ్డు రుచి అలాంటిది. అలాంటి 'లడ్డు' ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారన్న వార్త ప్రపంచవ్యాప్త హిందూ సమాజాన్ని ఉలిక్కి పడేలా చేసింది. మరీ ముఖ్యంగా ఆ కల్తీకి పశువుల కొవ్వు, చేప నూనె, పంది కొవ్వు వంటివి కూడా ఉపయోగించారని సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం, అందుకు సాక్ష్యంగా గుజరాత్‌లోని నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు ల్యాబ్ రిపోర్టును విడుదల చేయడం ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. గత ప్రభుత్వ హయాంలో మార్చిన టెండర్ నిబంధనలు, నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ పొందిన సంస్థల్లో తమిళనాడుకు చెందిన 'ఏఆర్ ఫుడ్స్' సరఫరా చేసిన నెయ్యిలో ఈ కల్తీ జరిగిందని ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం చెబుతోంది. ఇదంతా అబద్ధమని, టీటీడీకి సరఫరా చేసే నెయ్యిని పరీక్షించి నాణ్యత లేదని తేలితే వెనక్కి పంపించేలా అక్కడ ఏర్పాట్లు ఉన్నాయని, కల్తీ నెయ్యిని వినియోగించలేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. అధికార, విపక్షాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల సంగతెలా ఉన్నా.. ఎంతో ప్రాశస్త్యం, విశిష్టత కల్గిన స్వామి వారి లడ్డు ప్రసాదం విషయంలో నిజానిజాలు నిగ్గు తేల్చాల్సిందేనని హిందూ సమాజం డిమాండ్ చేస్తోంది. కొందరు ఏకంగా సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి పిటిషన్లు కూడా దాఖలు చేశారు. అలా దాఖలైన 5 పిటిషన్లలో కొన్నింటిపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు వాటిని సోమవారం (సెప్టెంబర్ 30) నాటి విచారణ జాబితాలో చేర్చింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ జరపనుంది. ఇంతకీ ఆ 5 పిటిషన్లు ఏంటి? వాటిని దాఖలు చేసిందెవరు?

సురేశ్ ఖండేరావు చౌహాన్కే

లడ్డు వివాదం మొదలైన వెంటనే స్పందించిన వ్యక్తి సురేశ్ ఖండేరావు చౌహాన్కే. ఓ ప్రైవేట్ హిందీ ఛానెల్‌కు ఎడిటర్‌గా పనిచేస్తున్న సురేశ్ ఖండేరావు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు లేఖ రూపంలో పిటిషన్ (లెటర్ పిటిషన్) పంపించారు. అత్యంత పవిత్ర ఆలయంలో తయారయ్యే లడ్డు ప్రసాదంలో పశువుల కొవ్వు కలవడం రాజ్యాంగంలో 25, 26 అధికరణల ప్రకారం భక్తుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడంతో పాటు, మతస్వేచ్ఛకు విఘాతం కల్గించడమేనని లెటర్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణలో విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు.

సూర్జిత్ సింగ్ యాదవ్

'హిందూ సేన' సంస్థకు అధ్యక్షుడిగా ఉన్న సూర్జిత్ సింగ్ యాదవ్ తిరుపతి లడ్డు వ్యవహారంపై ఓ పిటిషన్ దాఖలు చేశారు. కల్తీ నెయ్యి అంశంపై స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని కోరారు. నెయ్యిని పశువుల కొవ్వుతో కల్తీ చేయడం యావత్ హిందూ సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని, హిందువుల మనోభావాలు గాయపడ్డాయని తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

డా. సుబ్రమణియన్ స్వామి

స్వపక్షంపై పదునైన విమర్శలతో తరచు వార్తల్లో ఉండే సీనియర్ బీజేపీ నేత డా. సుబ్రమణియన్ స్వామి కూడా లడ్డు వివాదంపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హిందూ దేవాలయాలపై ప్రభుత్వాల పెత్తనం ఉండకూడదని, ఏ ఇతర మత సంస్థలపైనా ప్రభుత్వ పెత్తనం లేనప్పుడు హిందూ ఆలయాలపై మాత్రం ఎందుకని ప్రశ్నిస్తూ ఆయన గతంలోనూ ఓ పిటిషన్ దాఖలు చేశారు. హిందూ ఆలయాలకు ప్రభుత్వాల నుంచి విముక్తి కల్పించాలని ఆ పిటిషన్లో కోరారు. తాజా పిటిషన్‌లో సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే నెయ్యి కల్తీ జరిగిందంటూ వచ్చిన ల్యాబ్ రిపోర్టుపై సమగ్ర నివేదిక తెప్పించాలని కూడా పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కల్తీ వ్యవహారంపై 'తిరుమల తిరుపతి దేవస్థానం' స్థాయిలో అంతర్గతంగా తేల్చాల్సిందని, కానీ దీన్ని రాజకీయం చేస్తూ వెంకటేశ్వర స్వామివారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. టీటీడీకి సరఫరా చేసే నెయ్యి నాణ్యతలో విఫలమైతే దాన్ని వెనక్కు పంపే ఏర్పాటు ఉండాలని పేర్కొన్నారు. ఆయన కొన్ని మౌలిక ప్రశ్నలను లేవనెత్తారు.

శాంపిళ్లను ల్యాబ్ టెస్టింగ్ ఏజెన్సీ సేకరించిందా?

తిరస్కరించిన ట్యాంకర్ నుంచి శాంపిళ్లను సేకరించారా లేక ప్రసాదంలో వినియోగించిన నెయ్యి నుంచి శాంపిళ్లను సేకరించారా?, కల్తీ నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్ట్ సంస్థ ఏది? సరఫరా చేస్తున్న నెయ్యిని పరీక్షించి కల్తీ జరిగిందని టీటీడీ ఎప్పుడు గుర్తించింది? టీటీడీకి సరఫరా చేస్తున్న నెయ్యిలో కల్తీ జరిగిందన్న ల్యాబ్ రిపోర్టులను విడుదల చేయడంలో రాజకీయ జోక్యం అనుమతించదగినదా?

వైవీ సుబ్బారెడ్డి

సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసినవారిలో టీటీడీ మాజీ ఛైర్మన్, ప్రస్తుత వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి కూడా ఉన్నారు. కోర్టు పర్యవేక్షణలో నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసి ఈ లడ్డు ప్రసాదం కల్తీ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఆయన సుప్రీంకోర్టును కోరారు. అదే సమయంలో కల్తీ జరిగిందన్న ల్యాబ్ రిపోర్టుపై సమగ్ర వివరాలు కూడా అందజేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. టీటీడీకి సరఫరా చేసే నెయ్యి ట్యాంకర్ల నుంచి శాంపిళ్లను సేకరించి ల్యాబ్ టెస్టింగ్ చేసేలా అక్కడ ఒక వ్యవస్థ ఉందని, ఆ పరీక్షలో పాసైతే ట్యాంకర్ లోపలకి వస్తుందని, లేదంటే వెనక్కి తిరిగి పంపిచేస్తారని వివరించారు. ప్రాథమిక పరీక్షలో నాణ్యత లేదని తేలితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ ట్యాంకర్‌ను లోపలకు అనుమతించే ప్రసక్తే ఉండదని పేర్కొన్నారు. అలాంటప్పుడు లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించారని చెప్పడం సరికాదని వైవీ సుబ్బారెడ్డి తన పిటిషన్లో ప్రస్తావించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లడ్డు ప్రసాదంలో పశువుల కొవ్వుతో కల్తీ జరిగిన నెయ్యిని వినియోగించారని చెప్పడంతో కోట్ల సంఖ్యలో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని సుబ్బారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటనకు, టీటీడీ ఈవో ప్రకటనకు మధ్య వ్యత్యాసం ఉందని కూడా పిటిషన్లో ప్రస్తావించారు. మరోవైపు జులై నెలలో ల్యాబ్ రిపోర్ట్ వస్తే, 2 నెలలపాటు మౌనం వహించి సెప్టెంబర్‌లో దాన్ని బహిర్గతం చేయడంపై కూడా సుబ్బారెడ్డి సందేహాలు లేవనెత్తారు.

డా. విక్రమ్ సంపత్, దుశ్యంత్ శ్రీధర్

లడ్డు ప్రసాదం వివాదంపై చరిత్రకారుడు డా. విక్రమ్ సంపత్, ఆధ్యాత్మికవేత్త దుశ్యంత్ శ్రీధర్ సంయుక్తంగా ఓ పిటిషన్ దాఖలు చేశారు. ఆలయాల నిర్వహణలో ప్రభుత్వాల జోక్యం, పెత్తనం నివారించాలంటూ పిటిషన్లో పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వాల నియంత్రణలో ఉన్న ఆలయాల విషయంలో జవాబుదారీతనం ఉండేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం ఈ 5 పిటిషన్లలో డా. సుబ్రమణియన్ స్వామి, వైవీ సుబ్బారెడ్డి, విక్రమ్ సంపత్ దాఖలు చేసిన పిటిషన్లు సోమవారం నాటి విచారణ జాబితాలో కనిపించాయి.

# కేబిఆర్ పార్క్ చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్!

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ నడిబొడ్డులోని జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఉన్న కేబీఆర్ పార్క్ చుట్టూ నిత్యం రద్దీ ఉంటుంది. ప్రత్యేకించి సాఫ్ట్‌వేర్ కంపెనీలు పెద్ద సంఖ్యలో ఉన్న మాదాపూర్, హైటెక్ సిటీ, కొండాపూర్, గచ్చిబౌలి వంటి ప్రాంతాలకు నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. దీంతో ట్రాఫిక్ ఓరేంజ్‌లో ఉంటుంది. ఇక ఆ ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు ఆరు జంక్షన్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టుంది రేవంత్ ప్రభుత్వం. ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని కేబీఆర్ పార్క్ చుట్టూ.. ఆరు జంక్షన్ల అభివృద్ధికి 826 కోట్ల రూపాయలతో ప్లాన్ సిద్ధం చేసింది ప్రభుత్వం. ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా.. ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌కు ఆమోదం తెలిపింది. రెండు విడతల్లో పనులు పూర్తయ్యేలా కార్యచరణ సిద్ధం చేస్తోంది. అంతేకాదు ఆధునాతన టెక్నాలజీతో ఆరు జంక్షన్ల నిర్మాణానికి పూనుకుంది. రోడ్ నంబర్ 45 నుంచి కేబీఆర్ పార్క్, యూసఫ్‌గూడ వైపు వై ఆకారంలో అండర్‌పాస్ నిర్మించనున్నారు. అలాగే కేబీఆర్ పార్క్ ఎంట్రన్స్ జంక్షన్ నుంచి రోడ్ నంబర్ 36 వైపు నాలుగు లేన్ల ఫ్లైవోవర్ రానుంది. ఇటు యూసఫ్‌గూడ నుంచి రోడ్ నంబర్ 45 వైపు రెండు లేన్ల ఫ్లైవోవర్ ఏర్పాటుకానుంది. అలాగే జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి క్యాన్సర్ హాస్పిటల్ వైపు మరో రెండు లేన్ల అండర్‌పాస్ నిర్మించనున్నారు. ఇటు కేబీఆర్ ఎంట్రన్స్ జంక్షన్ నుంచి పంజాగుట్ట దిశగా మూడు లేన్ల అండర్‌పాస్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అటు ఫిల్మ్‌నగర్ జంక్షన్ నుంచి జూబ్లీ చెక్‌పోస్టు దిశగా రెండు లేన్ల అండర్‌పాస్ రానుంది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి రోడ్ నంబర్ 45 దిశగా రెండు లేన్ల ఫ్లైవోవర్ ఏర్పాటు కానుంది. జీహెచ్ఎంసీ ప్రతిపాదనలకు ఓకే చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే నిధులు విడుదల చేయనుంది. ఆ వెంటనే పనులు ప్రారంభంకానున్నాయి.

## 'తెలంగాణ దర్శిని' పేరుతో

# కొత్త కార్యక్రమం

హైదరాబాద్: సీఎం రేవంత్ సర్కార్ తాజాగా కొత్త నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం ప్రత్యేక పథకాన్ని ప్రకటించింది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పర్యాటక ప్రదేశాలు, చారిత్రక కట్టడాలను ఉచితంగా సందర్శించే అవకాశం విద్యార్థులకు కల్పిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇందుకోసం 'తెలంగాణ దర్శిని' పేరుతో కొత్త కార్యక్రమాన్ని తీసుకొస్తున్నట్లు వివరించారు. తెలంగాణ దర్శి కార్యక్రమంలో భాగంగా 2 నుంచి 4వ తరగతి విద్యార్థులను పర్యాటక ప్రాంతాలకు రోజు విహారయాత్రలకు తీసుకెళ్తారు. వారసత్వ ప్రదేశాలు, ఉద్యానవనాలు, స్మారక చిహ్నాలను చూపుతూ చారిత్రక ప్రదేశాల ప్రాముఖ్యతను వివరిస్తారు. 5 నుంచి 8వ తరగతి విద్యార్థులకు 20-30 కిలోమీటర్ల పరిధిలో రోజు పర్యటనలు ఉంటాయి. ఈ యాత్రల్లో విద్యార్థులు ముఖ్యమైన చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలను సందర్శిస్తూ తెలంగాణ ప్రత్యేకతలను తెలుసుకుంటారు. 9వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెండు రోజుల పాటు 50-70 కి.మీ పరిధితో లాంగ్ ట్రిప్పులు నిర్వహిస్తారు. ఇది స్థానిక చరిత్ర, సంస్కృతి, శిల్ప సంపదను తెలుసుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. యూనివర్సిటీ విద్యార్థులు తమ సొంత జిల్లాలకు మించి సుదూర ప్రాంతాలకు నాలుగు రోజుల పర్యటనలకు వెళ్లేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రదేశాలను సందర్శించడం ద్వారా విద్యార్థులు కేవలం పుస్తకాల్లోని పాఠాలకే పరిమితం కాకుండా చరిత్రను తెలుసుకునే అవకాశం ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని సచివాలయంలో తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధికి టీ సర్కార్ చర్యలు చేపట్టింది. ఉస్మానియా యూనివర్శిటీలోని మహలఖ స్టెప్ వెల్ పునరుద్ధరణ కాంట్రాక్టును ఇన్ఫోసిస్ కంపెనీ అప్పగించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. పురాతన కట్టడాలను పరిరక్షించే లక్ష్యంతో రాష్ట్ర పర్యాటక శాఖ ఇటీవల సీఐఐతో ఒప్పందం కుదుర్చుకుంది.

# స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ఎట్ ద రేట్ ఆఫ్ 2047

మొదటి పేజి తరువాయి



ఆయన వికసిత్ ఆంధ్రా అని బీజేపీ వికసిత్ భారత్ కి పర్యాయంగా వాడారు. అదే సమయంలో విజన్ 2047 అని కూడా తనదైన మరో స్లోగన్ ని అందుకున్నారు. ఈ రాష్ట్రం 2047 నాటికి అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని బాబు తరచూ చెబుతున్నారు విజన్ 2047 అంటే మరో 23 ఏళ్ళు అన్న మాట. ఇది సుదీర్ఘమైన టార్గెట్. అయితే ప్రజలలో బాబుని మరోమారు పాలనా దక్షుడిగా అభివృద్ధి కాముకుడిగా చూపించేందుకు ఈ స్లోగన్ దోహదపడుతుందని అంటున్నారు. ఇపుడు ఈ విజన్ 2047 విషయంలో బాబు మరో అడుగు ముందుకు వేశారు. ఆయన లేటెస్ట్ గా ఎక్స్ ద్వారా ట్వీట్ చేశారు. 2047 విజన్ కోసం ప్రజల నుంచి సలహాలు సూచనలు కోరుతున్నట్లుగా అందులో పేర్కొన్నారు. అదే విధంగా మరో మారు స్వర్ణ ఆంధ్ర మాటను కూడా ప్రస్తావించారు. స్వర్ణ ఆంధ్ర సాధనకు ప్రజల నుంచి సూచనలు ఆహ్వానిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దాని కోసం ప్రజలు స్వర్ణాంధ్ర డాట్ ఏపీ డాట్ గౌవ్ డాట్ ఇన్ అన్న దానికి తమ సూచనలు పంపించాలని అయన కోరారు. ఇలా అభిప్రాయాలు, సూచనలు చేసిన అనంతరం అభినందనలను ఈ-సర్టిఫికెట్ ద్వారా అందుకోవచ్చని తెలిపారు. ఇక 2047 నాటికి మెరుగైన వృద్ధి రేటు సాధనే లక్ష్యమని కూడా బాబు ప్రకటించారు. స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ఎట్ ద రేట్ ఆఫ్ 2047 వైపు ప్రయాణాన్ని ప్రారంభించామని కూడా బాబు స్పష్టం చేశారు.అదే విధంగా రానున్న పాతికేళ్ళ కాలానికి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు రూపకల్పనకు పౌరుల సూచనలు ఆహ్వానిస్తున్నామని ఆయన అంటున్నారు. అలా వచ్చిన . ప్రతి సూచనను పరిగణనలోకి తీసుకుంటూ సమష్టిగా స్వర్ణ ఆంధ్ర నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. బాబు మరోమారు ఇచ్చిన ఈ నినాదం అలాగే స్వర్ణాంధ్ర, విజన్ 2047 ఆయనకు ఈ తరం పౌరులకు ప్రగతి కాముకుడిగా అభివృద్ధి కారకుడిగా చూపిస్తుందని బాబు మార్క్ విజన్ తో ఏపీ అభివృద్ధికి కూడా అది దోహదపడుతుందని తెలుగుదేశం పార్టీ వర్గాలు అంటున్నాయి. బాబు 2020 విజన్ అన్నది అప్పట్లో పాపులర్ అయింది. మరి 2047 ఏ విధంగా జనంలోకి వెళ్తుంది అన్నది వేచి చూడాల్సి ఉంది.



# అంతం కాదిది ఆరంభం..!

ఇజ్రాయెల్ : రోజుకో హిజ్బుల్ కమాండర్‌ని లేపేస్తూ వచ్చిన ఇజ్రాయెల్.ఈసారి హిజ్బుల్లాను కోలుకోలేని దెబ్బ కొట్టింది. శుక్రవారం నాడు లెబనాన్ రాజధాని బీరుట్ శివార్లలోని దాహియా ప్రాంతంలో ఉన్న హిజ్బుల్లా ప్రధాన స్థావరానికి%ౌ%ఆ టెర్రరిస్టు సంస్థ చీఫ్ హసన్ నస్రల్లా వచ్చాడనే పక్కా సమాచారంతో బాంబుల వర్షం కురిపించింది ఇజ్రాయెల్. ఈ దాడిలో నస్రల్లాతో పాటు పలువురు ఉగ్రవాదులు మరణించారు. నస్రల్లా లాంటి టెర్రరిస్ట్ ఇక ప్రపంచాన్ని భయపెట్టలేడంటూ ఇజ్రాయెల్ సైన్యం సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. ఈ ఘటన తరువాత ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తన అమెరికా పర్యటనను రద్దు చేసుకొని వెంటనే స్వదేశానికి తరలివచ్చారు. పక్కా స్కెచ్‌తో నస్రల్లాని మట్టు పెట్టింది ఇజ్రాయెల్. %ఖీ%-35 ఫైటర్ జెట్లతో విరుచుకుపడి బీరుట్‌లో బాంబుల వర్షం కురిపించింది. హిజ్బుల్లా ప్రధాన స్థావరం అండర్‌గ్రౌండ్‌లో నక్కి ఉన్న నస్రల్లాను హతమార్చేందుకు జీబీయూ 28 బంకర్ బస్టర్ బాంబులను ప్రయోగించింది. ఆపరేషన్ న్యూ ఆర్డర్ పేరుతో హిజ్బుల్లాపై ప్రళయ భీకరంగా విరుచుకుపడింది. ఈ దాడిలో 64 ఏళ్ల నస్రల్లా మరణించినట్లు ఒక ప్రకటనలో ఇజ్రాయెల్ వెల్లడించింది. అంతేకాకుండా.. హిజ్బుల్లా టార్గెట్ బాంబులతో విరుచుకుపడుతోంది..

భవనాల కింద బంకర్లలోనే కాపురం

నస్రల్లా సాధారణంగా బయట కనిపించరు. వీడియోలు, టీవీల ద్వారానే సందేశమిస్తారు. దాదాపు 32 ఏళ్లుగా హిజ్బుల్లా సారథ్య బాధ్యతల్లో ఉండి దాన్ని పెద్ద సాయుధ దళంగా తీర్చిదిద్దారు. బీరుట్‌లోని పెద్ద భవనాల కింద ఉన్న సెల్లార్లలో ఆయన ఉంటారన్న సమాచారం ఇజ్రాయెల్ దగ్గర ఉంది. బంకర్లను సాధారణ బాంబులు ఛేదించలేవు. దీంతో అప్పటికే తమ వద్ద వున్న బంకర్ బస్టర్‌ను రంగంలోకి దించింది. వీటిని కొంతకాలం క్రితమే అమెరికా నుంచి కొనుగోలుచేసింది. నిఘావర్గాల సమాచారంతో బీరుట్ అపార్ట్‌మెంట్లపై దాడి చేయడంతో నేలమాళిగల్లోకి బాంబుచొచ్చుకుపోవడంతో హెజ్‌బొల్లాకు తీవ్రనష్టం కలిగింది. ఆ దాడిలోనే నస్రల్లా కన్నుమూసినట్టు తెలుస్తోంది.

ప్రతీకారం తీర్చుకుంటామన్న హిజ్బుల్లా

ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో మా నాయకుడు నస్రల్లా మృతి చెందారు. నస్రల్లా మృతదేహాన్ని గుర్తించాం. ఆయనతోపాటు మరో టాప్ కమాండర్ అలీ కరాకి మృతదేహం కూడా లభించింది. దీనికి తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటాం. పాలస్తీనాకు మద్దతుగా నిలవడంతో పాటు శత్రువుపై యుద్ధం కొనసాగిస్తాం హిజ్బుల్లా భీకర ప్రతిజ్ఞ చేసింది. నస్రల్లా మృతితో లెబనాన్‌తో పాటు ఇరాన్‌లో కూడా ప్రజలు ఆగ్రహావేశాలతో రగిలిపోతున్నారు. వీధుల్లోకి వచ్చి ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నారు.

ఇరాన్‌లో హై అలర్ట్

ఇక నస్రల్లా మృతి తరువాత ఇరాన్‌లో హైఅలర్ట్ ప్రకటించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖొమైనీని సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఇక ఇజ్రాయెల్ దాడిలో హతమైన నస్రల్లా%ౌ%వెజిటబుల్స్ నుంచి వెపన్స్ దాకా ఎదిగాడు. అతగాడి బయోడేటా భయానకం. నస్రల్లా తండ్రి కూరగాయల వ్యాపారి. 1982లో ఇజ్రాయెల్ నిఘా సంస్థ షిన్బెట్‌పై నస్రల్లా చేయించిన దాడిలో 91మంది ఇజ్రాయెల్ అధికారులు చనిపోయారు. 1992లో హిజ్బుల్లా పగ్గాలు చేపట్టాడు నస్రల్లా. ఆర్డినరీ ఉగ్రవాద సంస్థ అయిన హిజ్బుల్లాను ఇంటర్నేషనల్ టెర్రరిస్టు సంస్థగా మార్చాడు. 2006 లెబనాన్‌లో ఇజ్రాయెల్‌ను మట్టి కరిపించాడు. అలాంటి నస్రల్లా మృతి హిజ్బుల్లాకు చావుదెబ్బగా భావిస్తున్నారు.

80వ దశకంలో హిజ్బుల్లా పుట్టుక..

హిజ్బుల్లా లెబనాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ. 1980ల్లో లెబనాన్ అంతర్యుద్ధంలో ఆవిర్భవించిన అమల్ ఉద్యమం నుంచి హిజ్బుల్లా అవతరించింది. అప్పటి నుంచి ఇరాన్ అండతో ఎదిగింది. ప్రపంచంలో ఏ ఉగ్ర సంస్థకూ లేని ఆయుధాలు, మానవ వనరులు దీనికి ఉన్నాయి. దాదాపు లక్ష రాకెట్లు, 50 వేల నుంచి లక్ష వరకు ఫైటర్లు ఉన్నారు. వీరి దాడులతో ఇజ్రాయెల్ పలు సమస్యలను ఎదుర్కొంది. గత ఏడాది అక్టోబర్‌లో ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులు చేయడం, అనంతరం పాలస్తీనాకు సంఘీభావంగా ఇజ్రాయెల్‌పై హిజ్బుల్లా నిత్యం రాకెట్లను ప్రయోగించేది. కొన్ని రోజుల క్రితం హిజ్బుల్లా ప్రయోగించిన రాకెట్ ఇజ్రాయెల్‌లో 12 మంది పిల్లల ప్రాణాలు తీయడంతో ఇజ్రాయెల్ ప్రతీకారంతో రగిలిపోయి దాడులు చేస్తోంది. ఇప్పటికే హిజ్బుల్లా టాప్ కమాండర్లను ఇజ్రాయెల్ లేపేసింది.

ఇజ్రాయెల్ వర్సెస్ హమాస్, హిజ్బుల్లా, ఇరాన్..

దశాబ్దాలుగా ఆరని అరబ్- ఇజ్రాయెల్ మధ్య నిప్పుల కుంపటి .తాజా పరిణామాలతో మరింత రాజుకుంది. హిజ్బుల్లాపై దాడులతో ఇజ్రాయెల్ పైచేయి సాధించినట్లు కనిపించినా, దానివెనుక పొంచి ఉన్న సవాళ్లు అంతర్జాతీయ సమాజాన్ని కలవర పెడుతున్నాయి. ఇజ్రాయెల్ - పాలస్తీనా మధ్య మొదలైన ఈ యుద్ధం, ఇజ్రాయెల్ వర్సెస్ లెబనాన్‌గా మారింది. ఆ నిప్పురవ్వలు ఇప్పుడు ఇరాన్‌ను కూడా తాకాయి. ఆ నిప్పురవ్వలు ఇరాన్ నుంచి లెబనాన్ వరకు ఎందుకు మంటలు పుట్టిస్తున్నాయి? ఇది ఇప్పట్లో ఆగుతుందా? మరింతగా రాజుకుంటుందా? ఇజ్రాయెల్ తగ్గేదే లేదంటుండడంతో%ౌ%ఇరాన్ కూడా ఈ వార్‌లోకి ప్రత్యక్షంగా ఎంటర్ అవుతుందని అంచనా వేస్తున్నారు. దీంతో పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు దేశాలకు విస్తరిస్తున్నాయని చెబుతున్నారు. ఇజ్రాయెల్ దాడుల్లో నస్రల్లా ఖతం అవడంతో పశ్చిమాసియాలో పచ్చి గడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు వచ్చాయి. అటు ఇజ్రాయెల్ దాడులు..ఇటు హిజ్బుల్లా ప్రతీకార దాడులతో పరిస్థితి ఎటు దారితీస్తుందో అనే ఆందోళన వ్యక్తం అవుతోంది. హిజ్బుల్లాతో ఎలాంటి చర్చలు ఉండవు అని, ఆ ఉగ్రవాద సంస్థను తుడిచి పెట్టేస్తామని ఇజ్రాయెల్ ప్రకటించించింది. ఈ పరిణామాలతో పశ్చిమాసియా అల్లకల్లోలంగా మారింది. ఇది చినికి చినికి గాలివానగా మారి మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుందా అనే భయాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.

## ఎమ్మెల్యేతో కలిసిమంత్రి కి వినతి పత్రం ఇచ్చిన హైవే బాధితులు





టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి ,గ్రామపంచాయతి, బోడు %ళ% రోడ్ ఏరియా లో నేషనల్ హై వే రోడ్ వెడల్పు కారణంగా పదకొండు కుటుంబాల ఇండ్లు పోయేపరిస్థితి ఉండడం తో, టేకులపల్లి హైవే నిర్వహితులు తో కలసి హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి దరఖాస్తు ఇచ్చిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం



కనకయ్య నిర్వహితులకి న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కోరం సురేందర్, మండల ముఖ్య నాయకులు ఇస్లావత్ రెడ్యానాయక్, భద్రు నాయక్, మూడ్ సంజయ్ నాయక్, గడ్డం మధుసుధన్ రెడ్డి, మోకాళ్ళ పోషాలు, భూక్యా సర్దార్ నాయక్,జి . కృష్ణర్జునరావు, వెంకన్న, వెంకటేశ్వర్లు, అలవాల శ్రీనివాస్, అంబాల మోహన్ బాబు, సింగం రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెల్ల రక్త కణాలు దానం!!

### మానవత్వం చాటుకున్న యువశక్తి ఫౌండేషన్!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు అర్ధరాత్రి 11 గంటల సమయంలో స్పందించి ఉచితంగా రక్తం అందజేసి మానవత్వాని చాటుకుని యువశక్తి ఫౌండేషన్ ఆదర్శంగా నిలిచింది, నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం ఎల్లూరు గ్రామనికి చెందిన ఆకునమోని స్రవంతి 18 సంవత్సరాల గల యువతీ డెంగ్యూ జ్వరంతో నాగర్ కర్నూల్ జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ లో చేరిన ఆమెకు తెల్ల రక్త కణాలు కావాలని డాక్టర్స్ నిర్ధారించడంతో తెల్ల రక్త కణాలు ఎక్కడ దొరకకపోగా కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించడం జరిగింది. వెంటనే స్పందించిన యువశక్తి ఫౌండేషన్ మెంబర్ శశాంక్ వచ్చి ఓ పాజిటివ్ తెల్ల రక్తకణాలు దానం చేయడం జరిగింది. అడిగిన వెంటనే వచ్చి తెల్ల రక్త కణాలు దానం చేసినందుకు మహేందర్ అభినందనలు తెలుపుతూ, డెంగ్యూ, తలసేమియా, డయాలసిస్ వంటి వ్యక్తులకు బ్లడ్ అవసరం అయినపుడు ఆరోగ్యావంతమైన యువకులు అందరు రక్తదానం చేయాలనీ తెలిపారు. కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ మెంబెర్ శశాంక్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, నాగర్ కర్నూల్ జిల్లా ప్రెసిడెంట్ మహేందర్, ఆకునమోని శేఖర్, సత్యం, అరుష్ బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్ బసంత్ పాల్గొన్నారు.

## పదవి విరమణ కార్మికసేవకు మరింత వెసులుబాటు

### శేషజీవితాన్ని కార్మికక్షేత్రంలో గడపాలి.

### ఏఐటియుసి రమణమూర్తి, ప్రసాద్ పదవీవిరమణ సభలో ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కార్మిక సంఘంలో పనిచేస్తున్న నాయకులు, ప్రతినిధులు తమ పదవి విరమణ చేయడంవల్ల కార్మికులకు మరింత సేవలు అందించేందుకు వెసులుబాటు లభిస్తుందని, దాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని మరింత సేవలు అందించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఏఐటియుసి యూనియన్ కార్పొరేట్ బ్రాంచి కార్యదర్శి ఎస్.వి రమణమూర్తి పదవివిరమణ సందర్భంగా సివిల్ విభాగంలో, యూనియన్ ప్రతినిధి, సిపిఐ చుంచుపల్లి మండల నాయకులు వాసిరెడ్డి ప్రసాద్ పదవీవిరమణ సందర్భంగా కమ్మసత్రంలో ఏర్పాటు చేసిన పదవి విరమణ మహొత్సవ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ఉద్యోగం విరమణ చెందినప్పటికీ కార్మికక్షేత్రంలో ఉంటూ తమ సేవలను కొనసాగించాలని సూచించారు. పదవీవిరమణ అనంతరం వచ్చే డబ్బులను కార్మికులు జాగ్రత్త చేసుకోవాలని, అధికవడ్డీలకు ఆశపడి ప్రైవేటీ సంస్థలు, వ్యక్తులకు అప్పగించి నష్టపోవద్దని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ శేషజీవితాన్ని శుఖమయం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, జి వీరాస్వామి, రాంచందర్, రవీందర్, నాగయ్య, అనంతలక్ష్మి, సుధీర్, రాము, కిష్టాఫర్, వాసిరెడ్డి మురళి, సింగరేణి అధికారులు సూర్యనారాయణ, శ్రీనివాసరావు, రామకృష్ణ, రాజశేఖర్, సూర్యనారాయణ, కాంగ్రెస్, ఐఎన్టియుసి నాయకులు త్యాగరాజన్, నాగ సీతారాములు, మద్దెల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాల సాధనకు కృషి చేద్దాం!!

### ఘనంగా సిపిఎం గ్రామ మహాసభలు.



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): అమరవీరుల ఆశయాల సాధనకు కృషి చేద్దామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు, సోమవారం నాడు లచ్చగూడెం గ్రామం లో సిపిఎం గ్రామ శాఖ మహాసభ దొడ్డ సావిత్రి అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో సాగు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని , నిర్వాసితులకు ఉపాధి, నష్టపరిహారం, పునరావాసం కోసం గిరిజనుల హక్కుల కోసం సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించామని అన్నారు, ఈ పోరాటం లో పాల్గొని అమరులైన భట్టు పాపయ్య, గొగ్గెల భాస్కర్,పోలెబోయిన రామయ్య,లకు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి సీతారాం ఏచూరి గారికి నివాళులు అర్పించారు,వారి ఆశయాల సాధనకు కృషి చేయడమంటే పేద ప్రజలకు అండగా భూమి కోసం, ఉపాధి కోసం, నిర్వాసితుల హక్కుల కోసం పోరాడటమేనని అన్నారు, మండల వ్యాప్తంగా సిపిఎం గ్రామ శాఖ మహాసభలు ఘనంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు, లచ్చగూడెం గ్రామ శాఖల కార్యదర్శులు గా దొడ్డ సంపత్ కుమార్,పాయం సమ్మయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న, దొడ్డ సావిత్రి, దొడ్డ కోటేశ్వరరావు, ఈసం చుక్కమ్మ,భట్టు సత్తెమ్మ, ముత్తయ్య,కోరం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# వనపర్తిలో విశ్వహిందూ పరిషత్ భారీ ర్యాలీ!!

### లడ్డు ప్రసాదంలో అవకతవకలపై కదం తొక్కిన హిందువులు!!

### జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం!!




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా హిందువుల మనోభావాలను కాపాడుతూ ధార్మిక ఆధ్యాత్మిక చింతన వాటి అనుసంధాన విభాగాలకు పరిరక్షణ కల్పించాలని కోరుతూ సోమవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు, విశ్వహిందూ పరిషత్ చేపట్టిన ఈ కార్యక్రమానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం బజరంగ్





దళ్, భారతీయ జనతా పార్టీ, సంపూర్ణ మద్దతు ప్రకటించి పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు, సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్, బిజెపి జిల్లా అధ్యక్షులు డి ,నారాయణ, అయ్యలూరి రఘునాథం మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రమైన దేవాలయంలో దేవునికి నిత్యం నివేదనంగా సమర్పించే లడ్డు ప్రసాదంలో కల్తీ నూనెతో పాటు కల్తీ నెయ్యి కలిపి హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కుట్ర చేసిన విషయం పైన హిందువులు జీర్ణించుకోలేకపోతున్నారని ఈ సందర్భంగా అన్నారు, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంలో జరిగిన అవినీతి అక్రమాల పైన దేశంలోని ప్రముఖ ఆహార పదార్థాల పరిశోధన ప్రయోగశాల నిర్ధారించిందని భగవంతునికి నిత్యం నివేదించే ప్రసాదంలో ఇంత దారుణంగా అక్రమాలు జరగడమే కాక కల్తీ ప్రసాదాన్ని తయారు చేయడం హిందూ సమాజం జీర్ణించుకోలేకపోతుందని అన్నారు, జంతువుల కొవ్వుతో తయారు చేసిన నెయ్యి నూనె లడ్డు ప్రసాదంలో ఉపయోగించడం గత ప్రభుత్వం అవలంబించిన విధానం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని పవిత్రమైన స్థలాన్ని అప పవిత్రం చేస్తున్నారని ఈ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంలో ఒకటిగా పేరుగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం ఈ మధ్యకాలంలో ప్రభుత్వాల మధ్య దేవాదాయ శాఖ మధ్య అనేక మోసాలు అక్రమాలు జరుగుతున్నాయని వెంటనే ప్రభుత్వ ఆధీనం నుంచి తొలగించి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని కలియుగ వెంకటేశ్వర స్వామి సన్నిధి లో పూజా కైంకర్యాలు కొనసాగాలని ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం రూపొందించి ప్రభుత్వాలకు దేవాదాయ శాఖకు సంబంధం లేకుండా తిరుమల తిరుపతి దేవస్థానం తో పాటు దేశంలోని హిందువుల ఆలయాలు విశ్వహిందూ పరిషత్తుకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు, తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన లడ్డు ప్రసాదంతో పాటు అనేక అక్రమాలకు పాల్పడిన దుర్మార్గులను అగంతులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు మున్నూరు రవీందర్ డిమాండ్ చేశారు, గత కొన్ని సంవత్సరాల నుంచి హిందూ దేవాలయాలను సమాజానికి అప్పజెప్పాలని ఎప్పటినుంచో విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తున్న కూడా పట్టించుకోకుండా చివరకు దేవుని ప్రాంగణంలో సెటగోపం



పెడుతున్న దుర్మార్గలను తరిమికొట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత వైయస్సార్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేకక్రమాలను వెలికి తీయాలని డిమాండ్ చేశారు, అప్పటి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ తిరుమల తిరుపతి దేవాదాయ కమిటీలో ఇతర మతస్తులను సభ్యులుగా చేర్చి ఆ రాష్ట్రంలోని అనేక హిందూ దేవాలయాలలో కూడా హిందూ హేతర కులాలకు కమిటీల లో సభ్యులుగా అవకాశం ఇవ్వడం వల్ల ఈ దుర్మార్గం జరిగిందని దుయ్యబట్టారు, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు, ఆలయంలోని ఎంతోమంది ప్రధాన అర్చకులు గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో తిరుపతిలో జరుగుతున్న మోసాలను అవినీతిని ఎప్పటికప్పుడు బహిర్గతం చేసిన రమణ దీక్షలు అని ఆలయ ప్రధాన అర్చకులను విధుల్లో నుంచి తొలగించిన సంఘటన ఎందుకు నిదర్శనమని అన్నారు,వెంకటేశ్వర స్వామి దేవాలయానికి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక గత వైసిపి పాలనలో ఆలయం అస్తవ్యస్తంగా తయారు చేశారని ఆరోపించారు, తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన అనేక ఘటనలు సంఘటనలు కు ప్రధాన కారకులైన ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ వెంటనే అరెస్ట్ చేసే శిక్షించాలని డిమాండ్ చేశారు,,అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయము అందజేశారు, ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలతో పాటు బిజెపి ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, బజరంగ్దళ్ తోపాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు హిందువులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# ప్రభుత్వ ఏడబ్ల్యుడి భూములను గిరిజనేతరుల పేర్లు తొలగించాలి

### ఇరుపక్షాల భూ రికార్డులు టైటిల్ వెరిఫికేషన్ చేయాలి..

### పీసా గ్రామసభల షెడ్యూల్ విడుదల చేయాలనీ వినతి....

### ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం మండల కమిటీ డిమాండ్...



పోలవరం,బుట్టాయగూడెం(గౌతమ్ న్యూస్): పశ్చిమ ఏజెన్సీలోని భూ సమస్యలు పరిష్కరించండం కోసం అధికారులు ఇరుపక్షాల భూ రికార్డులను టైటిల్ వెరిఫికేషన్ చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం మండల కమిటీ డిమాండ్ చేసింది .మండలం లోని కోటరామచంద్రపురం ఐటీడిఎ గ్రీవెన్స్




కార్యక్రమంలో గిరిజన సంఘం తరుపున పలు సమస్యలపై ఐటీడిఎ ఎ పి ఓ పి వి ఎస్ నాయుడు కు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కారం భాస్కర్, పోలోజు నాగేశ్వరావు లు మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ భూభాగంలో ప్రభుత్వ ఏడబ్ల్యుడి, గయ్యాలు,ప్రభుత్వ పోరంబోకువంటి భూములుస్థానిక గిరిజనులకే చెందుతా యన్నారు. మండలం లోని అంతర్వేదిగూడెం రెవెన్యూ ఇనుమూరు గ్రామ సమీపంలో సుమారు 80 ఎకరాలు ఏడబ్ల్యుడి భూమి దొరమామిడి గ్రామానికి చెందిన గిరిజనేతరులకు అక్రమ పద్ధతిలో వారసత్వంగా చూపిస్తున్నారని అన్నారు. 1994 వరకు ఏడబ్ల్యుడి భూమిగా ఉన్న భూములను గిరిజనేతరులకు ఏ విధంగా వారసత్వం వచ్చిందో రెవిన్యూ అధికారులు స్పష్టం చేయాలని ప్రశ్నించారు. అంతర్వేదిగూడెం రెవిన్యూ గ్రామం కానివారికి దొరమామిడి గిరిజనేతరుల పేరుతో ఉన్న భూ రికార్డులలో వారి పేర్లు తొలగించి స్థానిక ఇనుమూరు గిరిజనుల పేర్లు నమోదు చేసి హక్కు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో గిరిజనులకు గిరిజనేతరులకి మధ్య భూ వివాదాలు వచ్చినప్పుడు అధికారులు ఇరుపక్షాల రికార్డులను గతంలో చూసేవారని గుర్తు చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు భూ రికార్డులు టైటిల్ వెరిఫికేషన్ చేసి గిరిజనులకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 24వ తేదీ నుండి రాష్ట్రంలో అన్ని ఐటిడిఏ పరిధిలో ఉన్న షెడ్యూల్డ్ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించటానికి పిసా, గ్రామ కమిటీలు పునరుద్ధానికి ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. ఆ ఉత్తర్వులు ప్రకారం ఈనెల 24వ తేదీ నుండి పీసా గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఐటిడిఏ పరిధిలో పిసా గ్రామకమిటీలు ఏర్పాటు చేయటానికి షెడ్యూలు ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పీసా గ్రామసభ నిర్వహించడం కోసం ఉన్నత అధికారులు జోక్యం చేసుకోవాలని సూచించారు. పాత పీసా గ్రామ కమిటీలు ఉన్నా పరిగణలో లేకుండా పోయిందని ఆదివాసీల అభివృద్ధికి పీసా గ్రామ కమిటీలకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. అన్ని గ్రామాల్లో పిసా గ్రామ సభలు నిర్వహించాలని ఎటువంటి గిరిజనేతరుల పెత్తనాలు,బెదిరింపులు లేకుండా అవగాహన కలిగిన గిరిజనులతో నూతన కమిటీలను పునరుద్ధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గిరిజనులతో ఐ టీ డి ఎ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు కారం ముత్యాలరావు, కోడిమి లక్ష్మడు,పి అక్కమ్మ, టీ మంగతాయారు, బి తేజ,తెల్లం ముత్యాలమ్మ, సి హెచ్ రాజు, జోడే చంద్రరావు,టీ ముత్యాలరావు, కూరం సీత ,కె వసంత తదితరులు పాల్గొన్నారు..

# సింగరేణి ఎడ్యుకేషన్ జిఎం గా బాధ్యతలు చేపట్టిన

### తెలంగాణ( గుండా) శ్రీనివాసరావుకు ఘన సత్కారం.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ నందు నాడు కంపెనీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నా గుండా శ్రీనివాసరావు తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమం బలోపేతం చేయటానికి కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ నందు తెలంగాణ అధికారులు ఉద్యోగులు ఎవరు సహకరించని సమయంలో పూర్తిగా ఆంధ్ర అధికారుల కనుసన్నల్లో కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ కొనసాగుతున్న నేపథ్యంలో ఏకైక సింగరేణి కరీంనగర్ తెలంగాణ బిడ్డ గుండా శ్రీనివాసరావు సింగరేణి హెడ్ ఆఫీస్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న గుండా శ్రీనివాస్ రావు జై తెలంగాణ జై జై అనే తెలంగాణ అనే నినాదంతో గోడ ప్రతులను తయారుచేసి హెడ్ ఆఫీస్ మొత్తం అతికించేవాడు, తెల్లవారు విధులకు హాజరైన ఆంధ్ర అధికారులు గోడ పోస్టర్లను చూసి కోపోరేకులై ఫ్యూన్ ల తో తొలగించేవారు తొలగించిన స్థానంలో మరల గోడ ప్రతులను అతిపిస్తూ అలా నిర్విరామంగా పోస్టర్లు అంటించేవారు, ఏక వ్యక్తిగా తెలంగాణ ఉద్యమానికి ఊతమిస్తున్న గూండా శ్రీనివాసరావు ఆశయానికి అనుగుణంగా నాటి తెలంగాణ ఉద్యమ నాయకులు నరేంద్రబాబు ఆకునూరు కనకరాజు, ఎస్కే గౌస్, డాక్టర్ శంకర్ నాయక్, కొమురయ్య, రవీందర్, రాములు, డప్పు కుమార్, బోట్ల స్వామి, బైరి నిర్మల దేవి, అన్నపూర్ణ, మల్లేశ్వరి, వజ్రమ్మ, తదితరులు, గూండా శ్రీనివాసరావు సార్ తో తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేసి క్రమంలో గూండా శ్రీనివాస్ రావు పేరును తెలంగాణ శ్రీనివాస్ రావు గా కీర్తి గడించడం అభినందనీయం, తెలంగాణ సాధించిన అనంతరం తెలంగాణ ఉద్యమానికి హెడ్ ఆఫీస్ నందు ఊతమిచ్చినందుకు కుండా శ్రీనివాసరావును కొత్తగూడెం సింగరేణి



హెడ్ ఆఫీస్ సెక్రటరీ విధుల నుండి తొలగించి విజయవాడ హబ్ మేల్ సింగరేణి తీసుకున్న సంస్థకు తెలంగాణ బిడ్డను ట్రాన్స్ఫర్ చేసి ఆయన మనోభావాలు దెబ్బతినేలా సింగరేణి అధికారులు చేసిన కుట్రపూరిత పన్నాగాని పసిగట్టిన ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం మరల గుండా శ్రీనివాసరావు ని హెడ్ ఆఫీస్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్గా బాధ్యతలు అప్పజెప్పి నా సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమంలో ఆనాటి తెలంగాణ ఉద్యమ నేతలు ఈనాటి కాంగ్రెస్ నాయకులు ఆకులూరి కనకరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో కార్యక్రమంలో ఎస్కే గౌస్ ,కొమరయ్య, మదన్, బొట్ల స్వామి,బాలకృష్ణ, సలీం, వల్లాల రాజలింగు, కోల ఎల్లయ్య, రాములు, సిద్దుల హుస్సేన్. తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

మంగళవారం - 01- అక్టోబర్ - 2024

## రామచంద్రాపురం గ్రామ భూ సమస్యల
# పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

**:: జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి.**



ఏటూరునాగారం(ములుగు) **(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: సోమవారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి తన ఛాంబర్లో ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్ తో కలిసి రామచంద్రాపురం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రామచంద్రాపురం గ్రామానికి చెందిన భూ సమస్యల గుర్తింపు విషయంలో గతం లో దరఖాస్తులు స్వీకరించడం జరిగినదని, దాదాపు 500 పైబడిన దరఖాస్తులు కంప్యూటరీకరణ కూడా జరిగినదని తెలిపరిచినారు. ప్రస్తుతం గతములో దరఖాస్తులు చేయని రైతుల యొక్క భూసమస్యలను గుర్ధించుటకు మరియు వారి నుండి మాత్రమే దరఖాస్తులను స్వీకరించుటకు గాను ప్రత్యేక బృందాలు రామచంద్రాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద వుండి దరఖాస్తులను స్వీకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. తెలిపారు. ఇట్టి బృందాలు వారికి కేటాయించిన గ్రామ పంచాయతీల్లో 01-10-2024 నుండి 3.10.2024 వరకు పర్యటించి తదనంతరం చేపట్టాల్సిన చర్యలపై నివేదిక సిద్దం చేస్తారని అన్నారు. అట్టి నివేదికల ఆధారంగా సమస్యల ను దశల వారిగా పరిశరించి భూమి పై హక్కులను కల్పించుటకు చర్యలు తీసుకోబడునని అన్నారు. కొన్ని అంశాలపై ప్రభుత్వంకు నివేదిక పంపడం జరుగుతుందని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ఏటూరునాగారం(ములుగు)**(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.



సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణిలో మొత్తం.51 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి ఈ ఓ పాణిని, సి పి ఓ ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీలో ఎంపికైనటువంటి అభ్యర్థులకు రేపటి నుండి (01-10-2024) సర్టిఫికెట్ల పరిశీలన

**- జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని.**

ఏటూరునాగారం(ములుగు)**(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా బ్యూరో: 30వ తేదీ రోజు వెలువడిన డీఎస్సీ ఫలితాలలో అర్హత సాధించినటువంటి అభ్యర్థులకు వారు దరఖాస్తు చేసినప్పుడు నమోదు చేసుకున్నటువంటి మొబైల్ నెంబర్ కు లేదా మెయిల్ అడ్రస్ కి మెసేజ్ ద్వారా సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరుకావాలని వస్తుందని అలాంటివారు ఒకటవ తేదీ అక్టోబర్ మంగళవారం రోజున జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంబంధిత పూర్తి ఒరిజినల్ సర్టిఫికెట్లతో పరిశీలనకు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని గారు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం విభాగం వారీగా వెరిఫికేషన్ కౌంటర్లు ఏర్పాటు చేయబడతాయని, కావున అభ్యర్థులు విధిగా సంబంధిత పూర్తి సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు సకాలంలో హాజరై వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలని వారు తెలిపారు.

## తెలంగాణ ప్రభుత్వం మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయో వృద్ధుల దినోత్సవ వేడుకలు

ఏటూరునాగారం(ములుగు) **(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా తేది: 01-10-2024 న కలెక్టరేట్ సమావేశ మందిరం నందు ఉదయం 11.00 గంటలకు అంతర్జాతీయ వయోవృద్దుల దినోత్సవం నిర్వహిస్తున్నామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి .కె . శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. కావున ములుగు జిల్లా లోని వయోవృద్దులు, అసోసియేషన్ మెంబెర్స్, ఓల్డ్ ఏజ్ హొూమ్ నిర్వాహకులు తదితరులు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరు.

## అనిమియా ముక్తు తెలంగాణ గోడ పత్రికను
# ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దివాకర






ఏటూరునాగారం(ములుగు)**(గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: జిల్లా కలెక్టర్ ములుగు టి.ఎస్ దివాకర గారి చేతుల మీదుగా 'అనిమియా ముక్తు తెలంగాణ' గోడ పత్రికను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. 1బి19 వయసుగల పిల్లల లో రక్తహీనతను తగ్గించే బాధ్యత, వైద్య ఆరోగ్యశాఖ ,ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ మరియు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ల మీద ఉన్నదని, ఈ డిపార్ట్మెంట్లు సంయుక్తంగా పనిచేసి, ఆరోగ్యవంతమైన పిల్లలను తయారు చేయాలని వారు కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. అప్పయ్య మాట్లాడుతూ, అంగన్ వాడి పిల్లలలకు(1బి5) రక్తహీనత ఉన్నట్లయితే ఐరన్ పోలిక్ సిరప్, పాఠశాలల పిల్లలలో(6-9) రక్తహీనత ఉన్నట్లయితే పింక్ ఐరన్ ఫోలిక్ మాత్రలు, 10-19 వయసుగల పిల్లలకు బ్లూ ఐరన్ మాత్రలు ఇవ్వాలని తెలియజేశారు. దీనితోపాటు పిల్లలు బహిరంగ మలవిసర్జన చేయకూడదని, చేతులు సబ్బుతో శుభ్రంగా కడుగు కోవాలని, కాఫీ ,టీ లాంటి పానీయాలు తీసుకోకుండా, పాలు ఆకుకూరలు, ఆకుపచ్చని కూరగాయలు సి బివిటమిన్ కలిగిన సిట్రస్ పండ్లు, గుడ్లు చేపలు, మటన్ లాంటి పోషక పదార్థాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, ఈ మూడు శాఖలు, అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం పిల్లల ఆరోగ్యము, ఇమ్యునైజేషన్లేషన్ అధికారి. డాక్టర్ రణధీర్, జిల్లా సంక్షేమ అధికారి శిరీష, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి చంద్రకళ , డిప్యూటీ మాస్ మీడియా అధికారి సంపత్ ,సామాజిక ఆరోగ్య అధికారి పూర్ణ సంపత్ మొదలగువారు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఏరియా ఏజెంట్ దుర్గాప్రసాద్ మరియు కోటేశ్వరరావు ను

**ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజర్ సెక్రెటరీ ఎస్కే. గౌస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్సిహెచ్పి)లో ఉద్యోగ విరమణ పొందిన సింగరేణి కొత్తగూడెం ఏరియా ఏజీఎం దుర్గాప్రసాద్ మరియు కోటేశ్వరావు ను ఘనంగా సన్మానించిన ఆర్సిహెచ్పి ఎస్ఈ (ఈ అండ్ ఎం) కరీముల్లా ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజర్ సెక్రెటరీ ఎస్కే గౌస్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మెకానికల్ ఫోర్ మెన్ క్రాంతి కుమార్, ఎలక్ట్రిషన్ సాంబశివ రావు, శ్రీనివాస రావు, చెరిపెల్లి కుమార్ రావు , భాగం శ్రీనివాసరావు , కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పొగ దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న లక్ష్మీ నరసింహ స్వామి భక్తులు!!



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన సికింద్రా పూర్ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు పొగ దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. సికింద్రాపూర్ పరిసర ప్రాంతంలో ఉన్న కెమికల్ ఫ్యాక్టరీల వేస్ట్ పదార్థాలను డి సిఎంలో మరియు టక్టర్ లో తీసుకొచ్చి సికింద్రా పూర్ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ సమీపంలో పారబోసి తగలబెట్టడంతో వెలువడే పొగ దుర్వాసనతో లక్ష్మీనరసింహస్వామి గుడికి వచ్చే భక్తులకు మరియు సమీప పొలాలలో ఉన్న రైతులకు అవస్థలు పడుతున్నామని అన్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోగలరని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

## సోమన్న గారి లక్ష్మక్క జయంతి వేడుకలకు
# హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు!

**కొడకంచి సుదర్శన్ గౌడ్!!**



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో సోమన్న గారి లక్ష్మక్క జయంతి వేడుకలకు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బయలుదేరారు. అనంతరం శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నరసాపూర్ నియోజకవర్గంలో రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన మహిళా నాయకురాలు, బి ఎస్పీ పార్టీ ద్వారా బహుజనుల కొరకు అవర్నిశలు పరితపించిన వ్యక్తి సోమన్న గారి లక్ష్మక్క అని కొనియాడారు. అనంతరం ఆమె ఫోటోకు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ కొడకంచి సుదర్శన్ గౌడ్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, బండారి గంగాధర్ మరియు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

**అంగన్వాడి టీచర్ విజయ**



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని గోమారం సెక్టార్ లో గల ఉసిరిక పల్లి తండా అంగన్వాడి సెంటర్ లో సూపర్వైజర్ వసుమతి ఆదేశాల మేరకు అంగన్వాడీ టీచర్ విజయ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల నానమ్మలు , తాతలు అంగన్వాడి ప్రీ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు

## తహసిల్దర్ ను సన్మానం



మెట్ పల్లి**(గౌతమ్ న్యూస్):** పట్టణం లొ రేషన్ డీలర్ లు కొత్త గా వచ్చిన ఎంఆర్ఓ (తహ సిల్దర్ ) ని కలిసి సన్మ నించడం జరిగింది ఈ కార్య క్రమంలో డీలర్ లు, సిహెచ్ దేవేందర్ రజిత. అజహర్, విజయ లక్ష్మి, పి లక్ష్మి, పి అనిల్ , ఎం.కిషన్, పి రాజేశ్వర్ ,సోహిల్ ,బి మురళి. కైలాష్ , జీవన్ పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు....





మెదక్,**(గౌతమ్ న్యూస్):** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లి లోని గిరిజన సంక్షేమ గురుకులంలో సోమవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కళాశాల మహిళా ఉపాధ్యాయినిలు వివిధ రకాల రంగుల పూలతో బతుకమ్మను పేర్చి, బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యం చేశారు. అనంతరం ప్రిన్సిపల్ ఫణి కుమార్ తో పాటు ఉపాధ్యాయులు, వివిధ తరగతుల విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయినిలు బతుకమ్మ నృత్యాలలో పాల్గొన్నారు. మంగళవారం నుండి పాఠశాల కళాశాలకు దసరా సెలవుల సందర్భం గా చివరి పనిదినం కావడం తో విద్యాసంస్థ లో అందరూ కలిసి జరుపుకున్న ఈ పండుగ సందర్భంగా, బతుకమ్మ పాటలు, విద్యార్థుల కేరింతలతో కౌడిపల్లి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి కౌడిపల్లి గ్రామానికి చెందిన పలువురు పెద్దలు రావటం విశేషం. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫణి కుమార్ వైస్ ప్రిన్సిపల్ నరసింహ జూనియర్ వైస్ ప్రిన్సిపల్ భవాని తోపాటు కళాశాల పాఠశాల మహిళ ఉపాధ్యాయినిలు, ఇతర ఉపాధ్యాయ అధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## మళోత్ నరేష్ డీఎస్సి లో స్కూల్ అసిస్టెంట్ ఎస్జిటీ రెండు విభాగాల్లో జిల్లా మొదటి స్థానం






బయ్యారం**(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని కస్థూరీ నగరం పంచాయతీ పరిదిలో గిరిజన విద్యార్థి కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని నిరూపించాడు, రెండు కేటగిరిలలో ఉద్యోగ అవకాశం పొందాడు.వివరాల్లోకి వెలితే మళోత్ నరేష్ మహబూబాబాద్ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ జిల్లా ఫస్ట్ ర్యాంక్ ను ,అదేవిధంగా సెకండరీ గ్రేడ్ టీచర్ జిల్లా ఎస్టీ క్యాటగిరి ఫస్ట్ ర్యాంక్ ను కైవసం చేసుకున్నట్లు తెలిపారు .1నుండి 7వ తరగతి వరకు కస్తురినగరంలో 8 నుండి 10 వరకు ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో,ఇంటర్ విజయవాడ శ్రీ చైతన్య కాలేజీ డి ఇడి - సిటిఈ భద్రాచలంలో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీ (నిజాం కాలేజీ)లో,బీఈడి కాకతీయ యూనివర్సిటీ డిఆర్ఎస్ కాలేజీ (తొర్రూరు)లో చదివి 2024 డీఎస్సి రెండు విభాగల్లో ఉద్యోగం రావడంతో సురేష్ కు పలువురు అభినంధనలు తెలిపారు.

## "గ్రీవెన్స్ డే" లో జిల్లా ఎస్పీ కి తమ సమస్యలను తెలుపుకున్న బాధితులు

**భాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారించాలని అధికారులను ఆదేశించిన. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.**




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్, ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు.ఈ రోజు ఇట్టి కార్యక్రమంలో మొత్తం 15 మంది భాదితులు ఎస్పీ ని స్వయంగా కలిసి తమ సమస్యలను తెలుపుకున్నారు.ఇందులో 04గురు భాధితులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో తమ ఫిర్యాదుల మేరకు నమోదైన కేసులలో జాప్యం జరగకుండా విచారణ జరిపించి తమకు న్యాయం చేకూర్చాలని కోరుతూ కేసుల వివరాలను ఎస్పీ గారికి తెలియజేసారు.ముగ్గురు భాదితులు తమ భూమికి సంభందించిన విషయంలో న్యాయం కోరుతూ ఫిర్యాదు చేశారు.ఇద్దరు భాధితులు తమ ఇండ్లలో జరిగిన దొంగతనం కేసుల విషయమై దొంగలను పట్టుకుని పోగొట్టుకున్న తమ సొత్తును తమకు అందేవిధంగా చేసి తమకు న్యాయం చేకూర్చాలని కోరారు.నలుగురు బాధితులు కుటుంబ కలహాల గురించి నమోదైన కేసుల విషయమై ఫిర్యాదు చేయడమైనది.మరో రెండు ఫిర్యాదులు తమ అసోసియేషన్స్ విషయమై కొంతమంది వ్యక్తులు అక్రమాలకు పాల్పడుతున్నారని,వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు.ఇట్టి భాధితుల విషయంలో వెంటనే విచారణ చేపట్టి భాధితులకు న్యాయం చేకూర్చాలని సంభంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

# పిల్లలకు వేడివేడి ఆహారాన్ని అందించాలి



మనం కూడా జిల్లా ప్రతినిధి **(గౌతమ్ న్యూస్):** మానుకోట మున్సిపాలిటీ మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కాలేజ్ గుమ్మడూర్ పత్తిపాక రోడ్ మంగళ్ కాలనీ యూపీఎస్సీ మహబూబాబాద్ ను సబ్ యూనిట్ ఆఫీసర్ వద్దేబోయిన శ్రీనివాస్ వంటశాలను మరియు డైనింగ్ హాల్ను పరిశీలించి పరిశుభ్రత పాటించాలని, అలాగే వంటగదిని శుభ్రపరచుకోవాలని, ఈగలు వాలకుండా చూడాలని శు భ్రమైన వేడి ఆహార పదార్థాలను పిల్లలకు అందించాలని బాగా ఉడికించి పెట్టాలని అలాగే నాణ్యత ఉన్న కూరగాయలను ఉపయోగించాలని, అలాగే డ్రైనేజీ పరిశీలించి శుభ్రపరచుకోవాలని మరియు మూత్రశాలలను మరియు మరుగుదొడ్లనుఎప్పటికప్పటికీ క్లీన్ చేయించాలని, అలాగే వంట వండే వారికి చేతి వేళ్లకు గోర్లు తీసుకోవాలని శుభ్రంగా ఉండి వంట వండాలని తల వెంట్రుకలు పడకుండా చూసుకోవాలని, అలాగే స్టోర్ రూమ్ ను పరిశీలించి వస్తువులన్నీ శుభ్రంగా పెట్టాలని ఏమైనా పురుగులు పట్టకుండా చీమలు పట్టకుండా చూసుకోవాలని అన్ని సర్కులను సెల్ఫులలో పెట్టాలని ఏ వస్తువు పాడవకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ వాలియా, కళాశాల ప్రిన్సిపల్ రాజేష్, స్టాఫ్ నర్స్ శృతి మరియు హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్సిబ్బంది పాల్గొన్నారు.

## టు వీలర్ వాహనం బస్ డీ వ్యక్తి మృతి



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా విద్యాభారతి పాఠశాల బస్సు ,టు వీలర్ వాహనం ఢీ కొని టు వీలర్ పై ప్రయాణిస్తున్న బయ్యారం మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన సింగర బోయిన కృష్ణ ( 36) సోమవారం మృతి చెందినట్లు స్థానికులు తెలపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు టు వీలర్ వాహనంపై మహబూబాబాద్ వెలుతుండగా ,వెనుక నుండి విధ్యాభారతి ప్రయివేటు బస్సు బలంగా ఢీ కొనడంతో కృష్ణ మృతి చెందినట్లు తెలిపారు.వ్యక్తి మృతితో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. దీనిపై ఎస్ ఐ తిరుపతి వివరణ కోరగా బాదితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్థున్నట్లు తెలిపారు.

## బద్దు తండ ఏకలవ్య స్కూల్ లో స్కావెంజర్ గా పనిచేస్తున్న విజయలక్ష్మిని అసభ్యంగా తిట్టారని ప్రిన్సిపాల్ కి ఫిర్యాదు చేశారు




టేకులపల్లి (గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం టేకులపల్లి మండలం బద్ధతండ గ్రామంలో ఏకలవ్య స్కూల్ స్కావెంజర్ ఈసం విజయలక్ష్మి పని చేస్తుంది తాను పనిచేస్తున్న సమయంలో భూక్య జగదీష్ తాను కూడా అదే స్కూల్లో స్కావెంజర్ పనిచేయడం జరుగుతుంది వీరి మధ్య మాట మాట పెరగడంతో అసభ్యంగా తిట్టాడని ప్రిన్సిపాల్ కి ఫిర్యాదు చేయడం జరిగింది విజయలక్ష్మి గురించి ప్రిన్సిపల్ గారిని తుడుం దెబ్బ జాతీయ కో కన్వీనర్ కల్తీ సత్యనారాయణ కార్యదర్శి గుగ్గిల రామస్వామి వీరు ఏకలవ్య స్కూల్ కి వచ్చి ప్రిన్సిపల్ ని అడగ్గ వారికీ ప్రిన్సిపల్ ఒకసారి క్షమించగలరని నచ్చ చెప్పారు ఇలాంటి మరల పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు చింత అజయ్ కుమార్ ఈసం కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## "యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల సింహ గర్జన"సభను విజయవంతం చేయండి

### టి డబ్ల్యూ జె ఎ రాష్ట్ర అధ్యక్షుడు టైగర్ ఆలీ నవాబ్.



మహబూబాబాద్ బయ్యారం(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుంచి అక్టోబర్ 17 న నిర్వహించే భారీ బహిరంగ "యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల సింహ గర్జన"సభను విజయవంతం చేయాలని తెలంగాణ యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల కమిటీ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు టైగర్ ఆలీ నవాబ్ సోమవారం రోజున విలేకరులకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో నీ 1000 మంది యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల పాల్గొంటున్నారని,ఈ యొక్క కార్యక్రమం మా రాష్ట్ర కమిటీ ఆదేశాల ప్రకారం నిర్వహిస్తున్నామని,ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అదే విధంగా నూతనంగా ఎన్నిక కబడిన మా యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల కమిటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ కి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు గౌడ్,రాష్ట్ర అధికార ప్రతినిధి సమ్మయ్య గౌడ్,ప్రచార కార్యదర్శి రాధ గోవింద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రంజిత్,రాము,రాష్ట్ర కార్యదర్శి ధోటి సైదులు యాదవ్ లకు టైగర్ అలీ నవాబ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రి కొండా సురేఖ పై అసభ్యకర పోస్టు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి....

### మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగ్యరాజ్...



మెదక్,(గౌతమ్ న్యూస్): సభ్యత సంస్కారం మరిచి బీసీ మంత్రి కొండ సురేఖ పై అసభ్యకర మైన పోస్ట్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగ్యరాజ్ డిమాండ్ చేశారు కాంగ్రెస్ మహిళా నాయకులే లక్ష్యంగా బి ఆర్ ఎస్ సోషల్ మీడియా విభాగం పనిచేస్తుందని దాన్ని తెర వెనుక నడిపిస్తున్నది కేటీఆర్, హరీష్ రావు ని అన్నారు. ఆనాడు సీతక్క, జిహెచ్ఎంసి మేయర్ పై ట్రోల్ చేసిన బి ఆర్ ఎస్ నాయకులు ,నేడు కొండా సురేఖ పై అసభ్యకర పోస్టులు పెట్టడం దారుణం అన్నారు కాంగ్రెస్ మహిళా నేతల్ని టార్గెట్ చేస్తూ అసభ్యకర పోస్టులు పెడుతున్న బి.ఆర్.ఎస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు మహిళల గౌరవాన్ని కాపాడేలా ప్రతిపక్ష నాయకులు వ్యవహరించాలని లేనియెడల రానున్న రోజుల్లో మహిళలు తగిన రీతిలో బుద్ధి చెప్తారని మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్, ఘాటుగా హెచ్చరించారు.

## ప్రైవేట్ ట్రావెల్ బస్ టైర్ పేలి పలువురికి తీవ్ర గాయాలు



జనగామ(గౌతమ్ న్యూస్): బెంగళూరు నుంచి వరంగల్ వైపు వస్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సు సోమవారం ఘోర ప్రమాదానికి గురైంది. వివరాల్లోకి వెళ్తే..జనగామ మండలం యశ్వంతపూర్ వద్ద వరంగల్ జాతీయ రహదారిపై ప్రైవేట్ బస్సు బోల్తా పడింది. రన్నింగ్‌లో బస్సు టైర్ ఒక్కసారిగా పేలడంతోనే అదుపుతప్పి బస్సు బోల్తా పడినట్లు తెలిసింది. బస్సు బెంగళూరు నుంచి వరంగల్‌కు వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకున్న ట్టు తెలుస్తుంది, ఈ ఘటన తో బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, 23 మందికి స్వల్ప అయినట్లు సమాచారం.. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాతులను జనగామ జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా, బస్సు బోల్తా పడటం తో సుమారు కిలోమీటర్ మేర భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు సహాయక చర్యలు ముమ్మ రం చేశారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## శ్రీ చైతన్య యూత్ క్లబ్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు సింగిరెడ్డి విజేందర్



ఖానాపురం(గౌతమ్ న్యూస్): వరంగల్ జిల్లా ఖానాపురం మండలం ధర్మారావుపేటలోని శ్రీ చైతన్య యూత్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షునిగా సింగిరెడ్డి విజేందర్ ను కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా



నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే సంఘం చైతన్య యువజన సంఘం అదే ధోరణిలో మరింత ఉత్సహంతో పని చేస్తానని తెలియజేశారు. ప్రధాన కార్యదర్శిగా చింతల శ్రావణ్ , ఉపాధ్యక్షునిగా జంగిలి రవి సహాయ కార్యదర్శిగా అనుముల దామోదర్ సభ్యులుగా తోట రవి ,చెపురి ప్రశాంత్ ఓడపెల్లి సునీల్, బోధ బాలాజీ,గొనె మహేష్ ,లింగాల శివ, బైరగొని మహేష్,బైకని కుమార్,నలుగురి మురళి,వల్లే పవన్,గాలి రాజు జంగిలి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

# అధిక రేట్లకు అమ్ముతున్న షాపుల లైసెన్స్ రద్దు చేయాలి

### యూరియా బ్లాక్ దందా పై ఉక్కు పాదం మోపాలి నామమాత్రంగా తనిఖీలు చేస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ యూరియా కొరత సృష్టిస్తున్న షాపులపై వ్యవసాయ అధికారులు తనిఖీలు చేపట్టాలి బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో పాల్గొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో యూరియాను బ్లాక్ లో అధిక ధరలకు అమ్ముతూ రైతులకు ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విషయంపై వినతి పత్రం అందజేసిన అనంతరం బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ గిరిజన జిల్లా ఈ జిల్లాలో అధికంగా ఎస్సీ,ఎస్టీ,బిసి వర్గాల వ్యవసాయం చేసుకుంటున్నారు. ప్రస్తుత ఈ సీజన్ లో రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఫర్టిలైజర్, ఫెర్టిసైడ్స్ సంబంధిత షాపుల యజమానులు యూరియా కొరత సృష్టిస్తూ బ్లాక్ లో అధిక ధరలకు అమ్ముకుంటూ, యూరియాతోపాటు తప్పనిసరిగా ఏదో ఒక ఫెస్టిసైడ్స్ కొంటేనే యూరియా ఇస్తామని డిమాండ్ చేస్తున్నారు. ఆ విధంగా కొనుగోలు చేసిన కూడా ఒక్కొక్క యూరియా బస్తాలపై దాదాపు 50 నుండి 70 రూపాయలు అధికంగా డబ్బులు వసులు చేస్తున్నారు. ఈ సందర్భంలో రైతులు తప్పని పరిస్థితిలో సంబంధిత మందులు కొనుగోలు చేసుకుని ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంపై స్థానిక జిల్లా వ్యవసాయ అధికారులు నామమాత్రంగా షాపులపై తనిఖీలు చేసుకుని తమకు రావాల్సిన చేతి వాటన్ని తీసుకుంటూ షాపు యజమానులకు ప్రోత్సహిస్తున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ ఈ విషయంపై స్పందించి జిల్లా వ్యవసాయ అధికారులను అప్రమత్తం చేసి అధిక ధరలకు అమ్ముతున్న షాపులపై తనిఖీలు చేపట్టి వారిపై తక్షణమే చర్యలు తీసుకొని వారికున్న లైసెన్స్ లను రద్దుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికిగాను జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో సానుకూలంగా స్పందించారు. లేని పక్షాన రాబోయే రోజులలో జిల్లా వ్యాప్తంగా వేల మంది రైతులతోని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్న బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ స్విమ్మర్ రాజు జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవ సందర్భంగా









వరంగల్ (గౌతమ్ న్యూస్): గత 19 సంవత్సరాలుగా రక్తదానం చేస్తూ , తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నాల కోసం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ , రక్తదాన చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ , ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్న బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) వరంగల్ జిల్లా , ఖానాపురం మండలం , రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రామనీల దంపతులకు తేదీ : 25/05/1987 సోమవారం రోజున నేను జన్మించడం జరిగింది. నాకు కన్నె రమేష్ , కన్నె నరేష్ అనే ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. నేను మా కుటుంబంలో పెద్ద కుమారుడు.

### విద్యాభ్యాసం :-

పదవ తరగతి 2003 - 2004 సంవత్సరంలో జెడ్.పి.ఎస్.ఎస్ ఖానాపూరంలో 421 మార్కులతో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత అవ్వడం జరిగింది. ఇంటర్మీడియట్ 2004 - 2006 సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖానాపురం లో హెచ్.ఇ.సి గ్రూపులో 669 మార్కులతో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత అవ్వడం జరిగింది. డిగ్రీ 2006 - 2009 సంవత్సరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట లో ఎం.ఏ ( హెచ్.ఈ.పి ) 769 మార్కులతో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత అవ్వడం జరిగింది. పీజీ 2010 - 2012 సంవత్సరంలో ఎస్.డి.ఎల్.సి.ఈ కాకతీయ యూనివర్సిటీ వరంగల్ లో పీజీ సోషియాలజీ లో 582 మార్కులతో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత అవ్వడం జరిగింది.

### జిల్లా , రాష్ట్ర , జాతీయస్థాయి క్రీడ విభాగంలో ప్రతిభ :-

నాకు ఇష్టమైన క్రీడాలు ఖో ఖో , కబడ్డీ , వాలీబాల్ , త్రో బాల్ క్రీడల్లో జిల్లా రాష్ట్రస్థాయి లో పాల్గొనడం జరిగింది. ప్రత్యేకించి స్విమ్మింగ్ విభాగంలో జాతీయస్థాయిలో పాల్గొనడం , స్పోర్ట్స్ కోటలో 2009 సంవత్సరంలో పోలీస్ శాఖలో ఉద్యోగాన్ని సాధించడం జరిగింది. మా తమ్ముడు " కన్నె నరేష్ " కూడా ఒక జాతీయ స్విమ్మింగ్ క్రీడాకారుడు. ప్రస్తుతం హైదరాబాదులో స్విమ్మింగ్ కోచ్ గా పనిచేస్తున్నాడు.

### ఉద్యోగం :-

4 నవంబర్ , 2009 వ సంవత్సరం నుండి వరంగల్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఆర్మ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాను. ఇప్పటి వరకు వరంగల్ పోలీస్ శాఖలో విజయవంతంగా 15 సంవత్సరాల 10 నెలలు పూర్తి చేసుకోవడం జరిగింది.

### సామాజిక సేవా కార్యక్రమాల ప్రస్తావన:-

2005 సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖానాపురం లో ఇంటర్మీడియట్ చదువుతున్న సందర్భంలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్.ఎస్.ఎస్ ) ఆధ్వర్యంలో హరితహారం , స్వచ్ఛ - భారత్ , ఎయిడ్స్ పై అవగాహన ఆశా ప్రోగ్రాంలో నిర్వహించడం జరిగింది. నేను అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నాను అందులో ముఖ్యమైనది. రక్తదానం , అన్నదానం , అవయవధానం , విద్యాదానం , స్వచ్ఛ - భారత్ , హరితహారం , మూఢనమ్మకాలపై అవగాహన మొదలైనవి , ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం , ఇలా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు వస్తున్నాను.

రక్తదానం :- తేదీ :- 28/08/2005 సంవత్సరంలో 17 సంవత్సరాల వయసులో ఇంటర్మీడియట్ చదువుతున్న సందర్భంలో నేషనల్ సర్వీస్ స్కీమ్ ( ఎన్.ఎస్.ఎస్ ) ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ వరంగల్ లో మొట్ట మొదటిసారిగా రక్తదానం చేయడం జరిగింది. ఇప్పటివరకు నేను స్వయంగా 35 సార్లు రక్తదానం చేయడం జరిగింది. ఆలకిద్దాం , ఆలోచిద్దాం , ఆచరిద్దాం , ఆదుకుందాం . జీవిస్తూ.. రక్తదానం చేద్దాం ! , ప్రాణదానం కల్పిద్దాం !! , మరణిస్తూ .. నేత్రదానం చేద్దాం ! , ఇద్దరి అందులకు చూపునిద్దాం !! , శరీరదానం చేద్దాం ! , వైద్య విద్యకు తోడ్పడుదాం !! , " బ్రెయిన్ డెడ్ తో అవయవదానం చేసి అభాగ్యులకు ప్రాణం పోద్దాం !! ".రక్తదానం చెయ్యండి ! , ప్రాణదాతలు అవ్వండి !! . నేను చేస్తున్న ఈ రక్తదాన చైతన్య యుద్ధ కార్యక్రమంలో భాగంగా మీ అందరి సహాయ సహకారాలతో గత 19 సంవత్సరాలు నుండి నేను స్వయంగా 35 సార్లు రక్తదానం చేయడం జరిగింది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక , ఢిల్లీ హర్యానా ఈ 5 రాష్ట్రాలలో 1,00,000




మందికి పైగా రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది. నేను ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారి కోసం , తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కోసం 61 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ అత్యవసర సమయంలో ఉన్న వారికి రక్తదాతల అందరి సహకారంతో 17,578 మంది కీ ఉచితంగా రక్తం అందించడం జరిగింది. అదేవిధంగా ( కోవిడ్ - 19 ) కరోన సమయంలో ప్లాస్మాదానం పై అవగాహన కల్పించి , కరోన బారిన పడిన వారికి 235 మందికి ఉచితంగా ప్లాస్మా అందించడం జరిగింది. ఇప్పటి వరకు అవయవదానం పై 2 అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది.

### అవార్డ్స్ :-

గత 19 సంవత్సరాలు అనగా 2005 సంవత్సరం నుండి రక్తదానం మరియు వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు చేసినందుకు గాను ఇప్పటి వరకు 115 జిల్లా , రాష్ట్ర , జాతీయ స్థాయిలో అవార్డులు అందుకోవడం జరిగింది.

## నిర్మలకు కర్ణాటక హైకోర్టులో ఊరట

### ఎలక్టోరల్ బాండ్‌ల కేసు దర్యాప్తునకు బ్రేక్



బెంగళూరు,: ఎలక్టోరల్ బాండ్‌లలో అవినీతి ఆరోపణలకు సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పై తిలక్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసును దర్యాప్తు చేయకుండా కర్ణాటక హైకోర్టు బ్రేక్ వేసింది. ఈ కేసులో మరో నిందితుడిగా ఉన్న మాజీ ఎంపీ నళిన్‌కుమార్ కటిల్ దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ ఎం.నాగప్రసన్న ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ఎఫ్ఐఆర్‌పై తదుపరి చర్యలు నిలిపేయాలని న్యాయమూర్తి మధ్యంతర ఆదేశాలు జారీ చేశారు. తదుపరి విచారణను అక్టోబరు 22వ తేదీకి వాయిదా వేశారు. కాగా, ఎలక్టోరల్ బాండ్‌ల స్కీమ్‌ను సుప్రీంకోర్టు ఫిబ్రవరిలోనే రద్దు చేసిందని, వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని ఉల్లంఘించేలా కేసు నమోదు చేశారని నళిన్ కుమార్ కటిల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఈడీ అధికారులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర నిందితులుగా ఉన్నారు.

## ఈ ఏడాది 60 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం: సీఎం రేవంత్



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి డిసెంబరులో మొదటి వార్షికోత్సవానికి ముందే 60 వేల ఉద్యోగాల భర్తీని పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేసిందని చెప్పారు. పదేళ్ల పాలనలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క డిఎస్‌సి నోటిఫికేషన్ జారీ చేసి కేవలం 7,857 మంది ఉపాధ్యాయులను నియమించిందని అన్నారు. సోమవారం డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ (డీఎస్సీ) ఫలితాలను సీఎం రేవంత్ ప్రకటించారు. దసర పండుగ శుభ సందర్భాన్ని దృష్టిలో పెట్టుకుని ఎంపికైన అభ్యర్థులకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసి అక్టోబర్ 9 వ తేదీన నియామకపు పత్రాలు అందజేస్తామని సీఎం ప్రకటించారు. డా.బీఆర్ అబేంద్కర్ సచివాలయంలో డీఎస్సీ ఫలితాల విడుదల అనంతరం ముఖ్యమంత్రిగారు విద్యా రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2012 లో ఒకసారి, తెలంగాణ ఏర్పడిన తర్వాత గడిచిన పదేళ్లలో 2017 లో ఒకే ఒక్కసారి అదికూడా కేవలం 7,857 పోస్టులకు మాత్రమే డీఎస్సీ నిర్వహించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లో 30 వేల పోస్టులను భర్తీ చేశామన్న సీఎం రేవంత్.. వ్యవస్థలను నిర్వీర్యం చేసి అంగడిగా మార్చిన టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామన్నారు. ప్రస్తుత టీచర్ల నియామకాలు పూర్తయిన తర్వాత ఖాళీల ఆధారంగా కొత్త నియామక ప్రక్రియ చేపడుతామని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం నియామకాలు నిరంతర ప్రక్రియగా సాగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్న కారణంగా పాఠశాలలు మూసివేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, విద్యపై ఖర్చును భవిష్యత్తుకు పెట్టుబడిగా భావిస్తామన్నారు.

# హైదరాబాద్ భవిష్యత్ కోసమే ఇదంతా..

## హైడ్రాపై మహేశ్ కుమార్ గౌడ్..!



**హైదరాబాద్, :** హైడ్రా రాకతో హైదరాబాద్ లోని అక్రమార్కులు భయపడి పోతున్నారు. ఇప్పటికే హైడ్రా పలు అక్రమ కట్టడాలను కూల్చివేసింది. అయితే హైడ్రాపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. హైడ్రా రాక్షసుడు కాదని.. రక్ష అని అన్నారు. కాగా తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మూసీ ప్రక్షాళనకు నడుము బిగించింది. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న నిర్మాణాలను తొలగించనున్నారు. బాధితులకు డబుల్ బెడ్ ఇళ్లు కేటాయించనున్నారు. తాజాగా హైడ్రా, మూసీ ప్రక్షాళనపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. వరదల నివారణకే మూసీ ప్రక్షాళన చేపట్టామని వివరించారు. భారీ వర్షం కురిస్తే హైదరాబాద్ లో ఎక్కడ బడితే అక్కడ నీరు నిలిచిపోతుందని.. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. అందుకే మూసీ ప్రక్షాళన చేపట్టినట్లు పేర్కొన్నారు. తాము ఏం చేసినా హైదరాబాద్ భవిష్యత్ కోసమే చేస్తామని తెలిపారు. హైదరాబాద్ కు వయోనాడ్ దుస్థితి తలేత్తవద్దన్నారు. వరదలు వస్తే హైదరాబాద్ ఎలా ఉంటుందో ఊహించుకోవడమే భయంగా ఉందన్నారు. మూసీ ప్రక్షాళన బీఆర్ఎస్ మేనిఫేస్టో ఉందో లేదా చెప్పాలని డిమాండ్ చేశారు. గ్లోబల్ వార్మింగ్ గురించి బీఆర్ఎస్ నేతలకు అవగాహన లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేస్తే ఊరుకునేది లేదన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకే హైడ్రా ఉందన్నారు. మూసీలో ఇప్పటి వరకు పేదల గుడిసెలు ఒక్కటి కూడా కూల్చలేదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మూసీని ప్రక్షాళన చేస్తేనే బాగుంటుందన్నారు. ఆక్రమణలను తొలగిస్తేనే హైదరాబాద్ కు భద్రత ఉంటుందని వివరించారు. పేదవాడిని అన్ని రకాలుగా ఆదుకుంటామని పేర్కొన్నారు. పేదోడిని ఆదుకునే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని తెలిపారు. హైదరాబాద్ భవిష్యత్ ను ఆలోచించి.. దీర్ఘకాలిఖ ఆలోచనలతో ముందుకు వెళ్తున్నామని వివరించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి 90 శాతం మంది మద్దతు ఉందని గుర్తు చేశారు. ఫామ్ హౌస్ అభివృద్ధి చెందితే హైదరాబాద్ అభివృద్ధి చెందినట్లు కాదన్నారు. హైడ్రాపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయవద్దని కోరారు.

# బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొట్టండి.

# హర్యానా ప్రజలకు ప్రియాంక పిలుపు



అంబాలా (హర్యానా) : హర్యానాలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని ఓటర్లు తమ ఓటుతో తరిమికొట్టాలని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్ 5న జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్, బిజెపిల ఎన్నికల ప్రచారాలు జోరందుకుంది. అంబాలాలోని నారైంగరాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో సోమవారం ప్రియాంక గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు, క్రీడాకారులు, సైనికులు యావత్ దేశ గౌరవాన్ని నిలబెడుతుండగా, బిజెపి మాత్రం వారిని ఎప్పుడూ అవమానిస్తూనే ఉంది. గడచిన పదేళ్లలో రైతులపై లాఠీచార్జీ చేసి దారుణంగా ప్రవర్తించారు. రైతులు డిమాండ్ చేస్తున్న ఎంఎస్పి హామీని కూడా ఇవ్వలేదు. అసలు హర్యానా ప్రజల కోసం బిజెపి ఏం చేసిందో చెప్పాలని ప్రియాంక డిమాండ్ చేశారు. మన రెజ్లర్లను ఎలా ట్రీట్ చేశారో అందరికీ తెలుసు. రోడ్డుపై ఆందోళనలు చేసేలా చేశారు. కష్టపడి పనిచేసే హర్యానా పిల్లలకు ఉపాధి లభించలేదు' అని ఆమె అన్నారు. 'మనం రెజ్లర్లు రోడ్డుపై నిరసన తెలియజేస్తున్నా.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎప్పుడూ వారి వద్దకు వెళ్లలేదు. వారితో మాట్లాడేందుకు ఐదు నిమిషాల టైం కూడా ఆయనకు లేదు. తాజాగా ఒలింపిక్స్‌లో ఏం జరిగిందో మీరంతా చూశారు. అందుకే, ఆత్మగౌరవం కోసం పోరాడండి. ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా పోరాడండి. బిజెపిని గద్దె దించడం కోసం పోరాడండి. రాష్ట్రంలోని ప్రజలంతా ఆత్మగౌరవంతో బ్రతకాలనుకుంటే, అందరికీ సమ న్యాయం జరగాలంటే మీ ఓటుతో బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొట్టండి' ప్రియాంక గాంధీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగింది. పేపర్ లీకేజీలు జరిగాయి. ప్రభుత్వ సంస్థల్లో ఖాళీలున్నాయి. రాష్ట్ర ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసిన బిజెపి ఇప్పుడు ఏదో చేస్తామని చెబుతున్నారు. ఇప్పటికే రైతులు, మల్లయోధులు, యువత అనేక సమస్యలను ఎందుకు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ కేవలం కుంభకోణాలు మాత్రమే జరుగుతున్నాయి. హర్యానా ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రభుత్వ మార్పు కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయండి అని హర్యానా ప్రజలను ప్రియాంక కోరారు.ు

## తెలంగాణ భవన్ ను ముట్టడించిన కాంగ్రెస్ కార్యకర్తలు



**హైదరాబాద్, :** మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సెప్టెంబర్ 30, సోమవారం నాడు బంజారాహిల్స్‌లోని బీఆర్ఎస్ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్‌ను ముట్టడించారు. తెలంగాణ భవన్ ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున వచ్చి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో అక్కడే ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇరు పార్టీ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కొద్దిసేపు తోపులాట కూడా జరిగింది. కొండా సురేఖపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందంటూ కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కొంతమంది కార్యకర్తలు బాహాబాహీకి దిగారు. దీంతో తెలంగాణ భవన్ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడికి చేరుకున్న పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు.

## వడ్డీతో కలిపి రూ.8,465 కోట్లు చెల్లించిన ఎయిర్‌టెల్



న్యూఢిల్లీ: ప్రముఖ టెలికమ్యూనికేషన్స్ సేవల సంస్థ భారతీ ఎయిర్‌టెల్ టెలికాం విభాగానికి చెల్లించాల్సిన బకాయిలను కొంత తీర్చినట్లు ప్రకటించింది. 2016లో సంస్థకు కేటాయించిన స్పెక్ట్రమ్‌కు సంబంధించిన బకాయిను 9.3 శాతం వడ్డీతో కలిపి మొత్తం రూ.8,465 కోట్లను తిరిగి చెల్లించినట్లు సంస్థ పేర్కొంది. టెలికాం కంపెనీలు చెల్లించాల్సిన సర్దుబాటు చేసిన స్థూల ఆదాయం (ఏజీఆర్) బకాయిలకు సంబంధించిన పిటిషన్‌ను ఇటీవల సుప్రీంకోర్టు కొట్టివేసింది. దాంతో కంపెనీలు చేసేదేమిలేక బకాయిలు చెల్లిస్తున్నట్లు కొందరు అభిప్రాయపడుతున్నారు. ఈ ఏజీఆర్ లెక్కింపులో తప్పులు దొర్లాయని, వాటిని సవరించాలంటూ గతంలో వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్ సంస్థలు కోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. ఈ బకాయిలపై బహిరంగ విచారణ జరపాలని కోరాయి. ఈమేరకు సుప్రీంకోర్టు విచారణ జరిపి సంస్థలు దాఖలు చేసిన పిటిషన్‌ను ఇటీవల కొట్టివేసింది. ప్రభుత్వానికి ఇచ్చే పూర్తి బకాయిలు చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. టెలికాం కంపెనీలు లైసెన్స్ రెన్యువల్ చేయడానికి, స్పెక్ట్రమ్ వినియోగించుకున్నందుకు ప్రభుత్వానికి డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. కొన్ని కారణాల వల్ల బకాయిలు చెల్లించకపోతే తిరిగి వడ్డీతో సహా జమ చేయాలి. ఇవి ఏజీఆర్ కిందకు వస్తాయి. కొన్ని సంస్థల నివేదిక ప్రకారం వొడాఫోన్‌ఐడియా 2024 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఏజీఆర్ బకాయిలు రూ.70,320 కోట్లు, భారతీ ఎయిర్‌టెల్ రూ.43,980 కోట్లు కట్టాల్సి ఉంది.

# నింద భోజనం



కొన్ని నైతిక బోధలు అన్నిచోట్లా కనబడతాయి. అబద్ధము ఆడరాదు. జీవహింస చేయరాదు... ఇలా! కానీ, వారణాసిలోని కబీర్ జన్మస్థలైన కబీర్ మఠ్‌కు వెళ్లినప్పుడు అక్కడ కనిపించే మొదటి నైతిక బోధ 'నిందలు వేయరాదు' అని! కబీర్ దాస్ తన ప్రబోధాలలో ఎక్కువగా అప్రమత్తం చేసింది నిందలు వేసే వారి గురించే!! 'వేయిమంది పాపులను కలిసినా ఫరవాలేదు నిందలు వేసే ఒక్కణ్ణి తప్ప. నిందలు వేసే వాని శిరము వేయి పాపాల పుట్ట' అన్నాడాయన. సిసలైన వేటగాడు ఉత్త చేతులతో ఇంటికొచ్చి నింద అడవి మీద వేయడు. ఆహార సేకరణ కాలంలో అనునిత్యం చెమటోడ్చి, రక్తం చిందించి ఆహారం సేకరించుకోవాల్సి వచ్చినప్పుడు ప్రతి బలహీన పురుషుడు నోటికి నేర్చిన మాట నింద. వేటే దొరకలేదు... నది పొంగింది... తేనెటీగలు తరుముకున్నాయి... బాణం దిగినా సరే పారిపోయింది. తర్వాతి కాలంలో సకల చేతగానితనాలకీ, అగణిత అప్రయోకత్వాలకీ చవటలు వెతుక్కునే అన్ని నిందలకూ కనిపెట్టుకున్న అడ్రస్ ఒకటి ఉంది. దాని పేరు ఖర్మ. నింద ఖర్మ మీద వేస్తే ఆ తర్వాత మన దేశంలో వేరే ఏమీ చేయనక్కర్లేదు. 'ఏం చేస్తామండీ ఖర్మ' అని తడవకోసారి అంటూ ఉంటే చాలు. సాఫల్య కర్మల కోసం కాదా కర్మ?అప్రయోజకత్వం అక్కసుకు సింహద్వారం. వైఫల్యం అహంకారానికి గొడ్డుకారం. కళ్లెదుట కష్టపడి పని చేసేవాడు, భార్యాపిల్లలను చక్కగా చూసుకునేవాడు, డబ్బు జాగ్రత్త చేసుకునేవాడు, తెలివిగా మసలుకునేవాడు, వ్యసనాలకు దూరంగా ఉండేవాడు, వచ్చిన విద్యను అంటిపెట్టుకుని ఉండేవాడు, తెగించి కొత్తదారులు కనిపెట్టేవాడు... వీళ్లంతా ముందుకు వెళుతుంటే విజేతలై అధిగమిస్తుంటే ఇవన్నీ చేయలేని, చేయరాని, చేసేందుకు కనీసం ప్రయత్నించి చూడని ప్రతి గాడిదకూ చేతికి అందే మారణాయుధం నింద. గెలిచినవాడిని ఓడించేందుకు ధర్మబద్ధమైన ఏ ఆయుధమూ లేని పరాజితుడు అంతిమంగా ప్రయోగించే పాశుపతాస్త్రం నింద. ఇది టీకా లేని క్రిమి. నాల్కల ద్వారా వ్యాపించే మహమ్మారి. పాఠశాల విద్య తద్వారా తెలుగు భాష ముందుకు సాగడానికి చిన్నయ సూరి ఆవిష్కృతం చేసిన అతి ముఖ్యమైన కృషి 'బాల వ్యాకరణం' వేలాదిగా అమ్ముడుపోవడం మొదలుపెట్టాక ఆయన మీద పడ్డ నింద– అది కాపీ రచన అని... అది వేరెవరో పండితుడు రాశాడు అని. చిన్నయ సూరి ఈ గండం నుంచి గట్టెక్కడానికి గురు సమానులైనవారి వైపు ఆశగా చూస్తే వారూ చేసిన పని 'అవును.. కాపీయే' అని నిందించడం. ఐదారేళ్లు చిన్నయ సూరి నిందను మోశాక నింద ఓడిపోయింది. చిన్నయ సూరి మిగిలాడు. ఒక వేశ్య రచన చేయుటయా... ఆస్థానాలలో ఆడే దేవదాసి కవిత్వం చెప్పుటయా అని నాటి పెద్దలకు ముద్దు పళని మీద ఆగ్రహం వచ్చింది. 'లోపల ఏముందో తర్వాత.. ముందు అశ్లీలం అని నింద వేయండి' అన్నారు. ఆ నిందను జయించి తెలుగు సారస్వతంలో తన స్థానం దక్కించుకోవడానికి 'రాధికా సాంత్వనం' ఎంత సాంత్వనం కోల్పోయిందని? తప్పులు, పొరపాట్లు చేయడం మానవ సహజం. పురాణాలూ ఈ సందర్భాలను ఎత్తి చూపాయి. రాముణ్ణి మాయలేడి వెంట పంపి సీత తప్పు చేసింది. ఆ తప్పు వల్ల ఆమెలో ఆందోళన జనించింది. ఆ ఆందోళన ఇంగితం కోల్పోయేలా చేసింది. ఎంతకూ రాని రాముని గురించి పరితపిస్తూ, రక్షణకు వెళ్లమని, 'నా మీద కన్నేసి నువ్వు కదలడం లేదు కదూ' అని లక్ష్మణుడి మీద నింద వేసే సరికి అతడు హతాశుడయ్యాడు. తర్వాతి కాలంలో ఈ సీతమ్మే ఘోర నిందను ఎదుర్కొంది. అగ్నిపునీతగా నిలిస్తే తప్ప నింద వదల్లేదు. సకల లీలా మాధవుండైన శ్రీకృష్ణుడు కూడా నిందచేసే లీలకు చకితుడయ్యి జాంబవంతుడితో యుద్ధానికి దిగాడు శమంతకమణి కోసం! ఆ మాటకొస్తే ఆడిన మాట తప్పాడన్న నింద వస్తుందన్న భయం లేకపోతే హరిశ్చంద్రుడు పడేవాడా అన్ని కష్టాలు? దేనికీ జడవనివాణ్ణి జడిసేలా చేయగలదు నింద. నిందలు ఎందుకు వేస్తారు అంటే అది చాలా సులభమైన పని కనుక అంటారు మనస్తత్వ శాస్త్రవేత్తలు. గుచ్చుకుంటున్న స్వీయ వైఫల్యాలకు కాసింత మలాము రాసుకోవడానికి ఎదుటివారికి మలం పూస్తారు ఇట్టివారు. అక్కసును, ద్వేషాన్నీ గెలుపుగా మార్చుకునేందుకు దేశాలపై, జాతులపై, మతాలపై, కులాలపై, వ్యక్తులపై, సార్థకులపై నిందలు వేస్తారు. నిందకు దండన అనుమతి ఉంది. చేతబడి చేస్తున్నారన్న నింద వేశాక ఊరంతా కలిసి వారిని చంపుతుంటారు. నింద బలిగోరుతుంది. విడిపోయి తమ దారి తాము చూసుకుందామనుకునే తోబుట్టువులు ఇవాళ సుపారీ ఇస్తున్నది నిందకే. నిందలు వేసేవారు పదేపదే నెగెటివ్ ఆలోచనల్లో చిక్కుకుని ఏమీ సాధించలేక చరిత్రహీనులుగా మిగులుతారనడానికి ఆధారాలున్నాయి. నేటి సోషల్ మీడియా అంతా నిందలు వేసే మందబుద్ధు లతో ఎంతగా నిండి ఉందంటే రోజూ వేల కొలది పోస్టుల పాపపుకూడు ఉడికి వడ్డనవుతున్నది. ఈ భోజనానికి ఎగబడుతున్న అమాయకులు ఎందరో. కవులు, రచయితలు ఎప్పుడైనా ఈ దారి తొక్కుతున్నారా ప్రయివేటు సంభాషణలను నిందలతో నింపుతున్నారా, చెక్ చేసుకోవాలి. మొదట నింద వేసినవారు సచ్ఛీలురు అయిపోవడం నింద సమకూర్చే అతి పెద్ద లాభం. అంత మాత్రం చేత నింద వేసిన వారు గెలిచినట్టు కాదు. మోసినవారు ఓడినట్టు కాదు. సదుద్దేశంతో సద్విమర్శ చేసేవారిని ఇంటిలో నాటే చెట్టంత దగ్గరగా ఉంచుకోమన్నాడు కబీర్ దాస్. సమాజం సద్విమర్శతో నిర్మితమవుతుంది. నిందతో కాదు. నింద నిందపడి పాడుగానూ!

# లెబనాన్పై ఇజ్రాయిల్ దాడి



లెబనాన్పై వైమానిక, క్షిపణిదాడులు జరుపుతున్న ఇజ్రాయిల్ వాటిని మరింత తీవ్రం గావించేందుకు భూతల దాడులకు సిద్ధమౌ తున్నట్లు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. మధ్య ప్రాచ్యంలో పరిమిత యుద్ధం కోసం తహతహలాడుతున్న ఈ ఉన్మాది చర్యలను యావత్ ప్రపంచమూ ఖండించాలి. దాని ప్రతికూల ప్రభావం ఆ ప్రాంతా నికి మాత్రమే పరిమితం కాదు. ఇటీవల అది జరిపిన పేజర్లు, వాకీటాకీల పేల్చివేత దాడులతో లెబనాన్లో ప్రబల శక్తిగా ఉన్న హిజబుల్లా సాయుధ సంస్థకు తీవ్ర ఎదురుదెబ్బలతో పాటు కొంతమంది ప్రముఖ నేతలను కూడా అది కోల్పోయింది.దానికి ప్రతీకారంగా శక్తివంతమైన ఖాదర్–1 క్షిపణితో తొలిసారిగా ఇజ్రాయిల్ రాజధాని టెల్అవీవ్ నగరం మీద దాడిచేసింది. అది ఖండాంతర క్షిపణి కాకు న్నా ఆ లక్షణాలు కలిగిన శక్తివంతమైన ఆయు ధంగా చెబుతున్నారు. ప్రమాద ఘంటికలను మోగించటంతో పది లక్షల మంది నగర పౌరులు రక్షణ కోసం కలుగుల్లోకి పరుగులు తీశారని వార్తలు, దాన్ని తిప్పికొట్టామని నెతన్యాహు యంత్రాంగం చెబుతున్నప్పటికీ ఉత్తర ఇజ్రాయిల్ ప్రాంతంలో ఇరవైలక్షల మంది పౌరులు ప్రాణాలు అరచేత పట్టుకొని ఎప్పుడేం జరుగుతుందో అన్న భయంతో ఉన్నారని, స్కూళ్లను మూసివేశారని వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకు హిజబుల్లా గరిష్టంగా ఇరవై కిలోమీటర్లవరకు ప్రయాణించే క్షిపణులతోనే దాడులు జరిపింది. మూడువందల కిలోమీటర్లు, అంతకు మించి దూరం, భారీ మొత్తాలలో పేలుడు పదార్థాలను మోసుకు పోగల క్షిపణులు దానికి ఇరాన్ సరఫరా చేసిందన్న వార్తలు, వాటిని ప్రయోగిస్తే ఏం జరుగుతుందనేది చర్చగా ఉంది. ఒకవేళ అదే జరిగితే దానికి ఇజ్రాయిల్, గాజా, వెస్ట్బాంక్ ప్రాంతాలలో అది జరుపుతున్న మారణకాండకు నిస్సిగ్గుగా మద్దతు ఇస్తున్న దేశాలే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇరాన్ను రెచ్చగొట్టేందుకు ఇజ్రాయిల్ చేస్తున్న ప్రముఖుల హత్యలు, దాడులు తెలిసిందే. మధ్యధరా, ఎర్ర సముద్రాల్లో అమెరికా, బ్రిటన్ యుద్ధ నౌకలు దానికి కాపుగా సిద్ధంగా ఉన్నాయి. ఎంత గా రెచ్చగొట్టినా పశ్చిమ దేశాలలో వలలో పడకుండా ఇరాన్ నాయ కత్వం సంయమనం పాటిస్తోంది. సహనానికి కూడా ఒక హద్దు ఉంటుంది. ఎంత కాలం అలా ఉండగలదనేది ప్రశ్న. అదేమీ మరొక దేశాన్ని ఆక్రమించుకొనేందుకు చూడటం లేదు. ఇజ్రాయిల్ దురాక్రమణలో ఉన్న పాలస్తీనా విముక్తి పొందాలని, అక్కడి పౌరులపై జరుపుతున్న మారణకాండను ఆపాలని మాత్రమే కోరుతోంది. దాని విముక్తికోసం అన్ని విధాలుగా సాయపడుతోంది. గాజాపై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులకు నిరసనగా ఎమెన్లోని హౌతీ సాయుధులు జరుపున్న దాడుల కారణంగా మధ్య ధరా –ఎర్ర సముద్రాలను కలుపుతూ తవ్విన సూయజ్ కాలువ ద్వారా అరేబియా సముద్రంలోకి ప్రవేశించే నౌకల రవాణాకు ఆటంకం కొనసాగుతోంది. నౌకలు ఆఫ్రికాను చుట్టి రావటం ఎంతో ఖర్చుతో కూడు కోవటమేగాక అధిక సమయం కూడా పడుతోంది. దీనివలన పడే భారాలను జనాలు మోయాల్సి వస్తోంది.గాజాలో జరుపుతున్న మారణకాండను ఇంతవరకు పశ్చిమదేశాలు నివారించలేకపోయాయి. మరోవైపు లెబనాన్లోకి చొచ్చుకుపోయేందుకు ఇజ్రాయిల్ పూనుకుంది. అక్కడ ఉన్న హిజబుల్లా స్థావరాలన్నిం టినీ ధ్వంసచేస్తానంటోది. ఈ తరుణంలో హిజబుల్లాతో 21రోజుల తాత్కాలిక కాల్పుల విరమణ అంటూ అమెరికా, ఫ్రాన్స్ ఒక ప్రతిపాదనను ముందుకు తెచ్చాయి. పాలస్తీనాపై శాశ్వత కాల్పుల విరమణ సంగతి తేల్చని ఈ దేశాలు ఇప్పుడు ఎందుకు ఈ విధంగా మాట్లాడుతున్నట్లు? లెబనాన్ ఆక్రమణకు సర్వసన్నద్ధాలు చేసుకొనేందుకు, అవసరమైన ఆయుధాలను సమకూర్చు కొనేందుకు దానికి అవకాశం కల్పించే దుష్ట ఆలోచన కూడా లేదని ఎలా చెప్పగలం. ఇప్పటికే ఇజ్రాయిల్ అన్ని రకాల నిబంధనలు, సాంప్రదాయాలను తోసిరాజని తెగబడుతోంది. అంతర్జాతీయ కోర్టు తీర్పులను ఖాతరు చేయటం లేదు. దాని మీద ఆంక్షల విధించేందుకు భద్రతా మండలిలో వచ్చిన తీర్మానాలన్నింటినీ అమెరికా వీటోతో అడ్డుకొని కాపు కాస్తోంది. మరి కొద్ది రోజుల్లో గాజా మారణకాండకు ఏడాది నిండనుంది. కొద్ది రోజుల్లోనే హమాస్ సాయుధులను మట్టుపెడతామని చెప్పిన ఇజ్రాయిల్కు అది సాధ్యం కాలేదు. అలాంటిది హమాస్ కంటే ఎన్నోరెట్లు బలం కలిగిన హిజబుల్లాను లొంగదీసుకోవటానికి పూనుకోవటం దుస్సాహసానికి పాల్పడటమే అని అనేకమంది విశ్లేషకులు హెచ్చరిస్తున్నప్పటికీ ముందుకు పోతున్నారు. తన రక్షణ కోసం అవసరమంటూ గతంలో దక్షిణ లెబనాన్ను ఆక్రమించుకొని విధిలేక వెనక్కు వచ్చిన ఇజ్రాయిల్ పాఠాలు నేర్చుకున్నట్లు లేదు.యూదు దురహంకారులు మధ్య ప్రాచ్యాన్ని మంటల్లోకి నెడుతున్నారు. వారికి అమెరికా, ఇతర పశ్చిమదేశాలు వంతపాడటం గర్హనీయం.

# తమిళనాడు గవర్నర్ జాతి వ్యతిరేక ప్రసంగం




రాష్ట్ర గవర్నర్లు రాజ్యాంగాన్ని తిరస్కరించే స్థితికి దేశం చేరుకోవడం అత్యంత తీవ్రమైన విషయం. భారతదేశ లౌకికవాదం యూరోపియన్ భావన అంటూ తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి ఒక బహిరంగ కార్యక్రమంలో చేసిన ప్రసంగం సంఘ్ పరివార్ పాలన దేశాన్ని ఎటువైపు నడిపిస్తున్నదో స్పష్టం చేస్తోంది. రాజ్యాంగానికి కట్టుబడి ఉంటానని ప్రమాణం చేసిన గవర్నర్ రాజ్యాంగాన్ని త్యజించిన తర్వాత ఒక్క క్షణం కూడా ఆ పదవిలో కొనసాగడం తగదు. కన్యాకుమారిలో హిందూ ధర్మ విద్యాపీఠ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జాతి వ్యతిరేక ప్రసంగం చేశారు. రాజ్యాంగ పీఠికలో స్పష్టంగా నిర్వచించిన లౌకికతత్వాన్ని గవర్నర్ బహిరంగంగా ఖండించారు. "భారతదేశ ప్రజలమైన మేము, ఈ దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, భారత పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలలో స్వాతంత్ర్యాన్ని, అంతస్తుల్లోను, అవకాశాల్లోనూ సమానత్వాన్ని చేకూర్చుటకు, వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించు కోవడానికి మన రాజ్యాంగ పరిషత్తులో చర్చించి తీర్మానించి, చట్ట రూపంలో మాకు మేము సమర్పించుకుంటున్నాము". ఇది రాజ్యాంగ పీఠికలో స్పష్టంగా పేర్కొనబడింది. ఇది దేశ ప్రజలందరి సమగ్రత, సోదరభావాన్ని పెంపొందించడానికి నిర్ణయించినది. ఆర్.ఎన్.రవి, ఆయన నియమించిన సంఘ్ పరివార్ కనీసం ఈ ఉపోద్ఘాతం చదవాలి. సెక్యులరిజం అనేది ప్రజాస్వామ్యం యొక్క అత్యంత అందమైన భావన. వివిధ మతాలు, కుల సమూహాలు, వివిధ భాషలు మాట్లాడే, విభిన్న ఆచారాలు కలిగిన భారత దేశాన్ని ఇతర దేశాల నుండి వేరుగా ఉంచేది మన లౌకిక సంస్కృతే. 75 ఏళ్లుగా మనం కాపాడుకున్న లౌకికవాదం భారతీయ సంస్కృతి కాదన్న స్పందన గవర్నర్ వ్యక్తిగత అభిప్రాయమని చెప్పలేం. సంఘ్ పరివార్ ఒక పథకం ప్రకారం ముందుకు తెస్తున్న ప్రాజెక్ట్ ఇది. కొన్ని వర్గాలను మభ్యపెట్టడానికే లౌకికవాదాన్ని రాజ్యాంగంలో భాగం చేశారని గవర్నర్ చెప్పడాన్ని బట్టి విషయం మరింత స్పష్టమవుతున్నది. ఇక్కడ పుట్టి పెరిగిన వారందరూ భారతీయులేనని అంగీకరించే నిష్కాపట్యం లౌకికవాదంలోని ప్రధానాంశం. మతంతో సంబంధం లేకుండా మనమంతా మనుషులమనే ఇంగితజ్ఞానంతో ప్రతి భారతీయుడు మార్గనిర్దేశం చేయాలని రాజ్యాంగం నొక్కి చెబుతోంది. అందరికీ న్యాయం, సమానత్వం రావాలి. కానీ ఆర్ఎస్ఎస్ భావజాలంతో నడిచే ఆర్.ఎన్.రవి అలా ఆలోచించలేదు. అత్యంత క్రూరమైన ఫాసిస్టు అడాల్ఫ్ హిట్లర్ ఆలోచనల నుంచి స్ఫూర్తి పొందిన ఆర్ఎస్ఎస్ కు సెక్యులరిజం అనే మాటను వినడం కష్టంగానే వుంటుంది. హిట్లర్ ఎదుగుదల అంతా కమ్యూనిజం వ్యతిరేకత, యూదు వ్యతిరేకతతోను, జర్మన్ జాతీయవాదంతోనూ నిండిపోయింది. భారతద ్ణశంలో ఆర్ఎస్ఎస్ ఇదేవిధంగా పనిచేస్తుంది. సంఘ్ పరివారీయులు మాత్రమే దేశభక్తులని, హిందువులు కానివారు భారతీయులు కారని వారి ప్రచారం. బిజెపి పదేళ్లుగా అధికారంలో ఉంది. అంతేగాక ఈ ఆలోచనకు ఆమోదం పొందేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో ముఖ్యమైనది రాజ్యాంగ సంస్థలన్నింటినీ ఆర్ఎస్ఎస్ అధీనంలోకి తీసుకురావడం. ఇందులో భాగంగానే సంఘ్ పరివార్ ప్రయోజనాలకు అనుగుణంగా కొన్ని కోర్టు తీర్పులు వెలువడుతున్నాయి. మొత్తం రాష్ట్రాల గవర్నర్లు ఆర్ఎస్ఎస్ కీలుబొమ్మలు. ప్రస్తుత రాజ్యాంగాన్ని మార్చడం ద్వారా మనుస్మృతి ఆధారంగా భారత దేశాన్ని మత రాజ్యంగా మార్చడానికి ఆర్.ఎస్.ఎస్ ప్రయత్నిస్తోంది. సంఘ్ కార్యకర్త అయిన నరేంద్ర మోడీని ఉపయోగించి అత్యంత వేగంగా ప్రతి ఎత్తుగడా వేస్తున్నది. బిజెపి ప్రభావం లేని రాష్ట్రాల్లో వీలైనంత వరకు సంఘ్ పరివార్ ఆలోచనలను వ్యాప్తి చేయడానికి గవర్నర్లను సాధనాలుగా ఉపయోగించుకుంటోంది. ఇందులో భాగంగానే కేరళలోని యూనివర్సిటీలను కబ్జా చేసేందుకు గవర్నర్‌ను వినియోగించు కుంటున్నారు. ఇప్పుడు తమిళనాడు గవర్నర్ ఏకంగా రాజ్యాంగాన్నే తిరస్కరించారు. అయితే రాజ్యాంగం చెల్లదని రేపు స్వయంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మోడీ పరిపాలన ఆ దిశగానే సాగుతోంది. దీనికి వ్యతిరేకంగా భారత ప్రజలు ఏకతాటిపై నిలవకపోతే మన దేశం పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ తరహాలో మతతత్వ రాజ్యంగా మారిపోతుంది.

# మరో సీఎంపై ఈడీ కన్ను, ఇప్పటికే ఇద్దరు జైలుకు, స్కామ్ లో భార్య పేరు



ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, జార?ండ్ సీఎం హేమంత్ సోరన్, మరో ఇద్దరు ఎంపీలను ఇదే ఏడాదిలో ఈడీ అధికారులు అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. మనీలాండరింగ్ కేసుల్లో ఇద్దరు సీఎంలు అరెస్టు కావడం కలకలం రేపింది. ఇదే ఏడాదిలోనే ఈడీ అధికారులు ఈ సంచలన కేసులు నమోదు చేశారు. ఇద్దరు సిట్టింగ్ సీఎంలపైన కేసులు నమోదు చేసిన ఈడీ అధికారులు వారిని అరెస్టు చేసి జైలుకు పంపించడంతో ప్రతిపక్షాలు కేంద్రంలోని ఎన్ డీఏ ప్రభుత్వం పైన, బీజేపీ నాయకులపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఇప్పుడు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కూడా ఈడీ అధికారులు కేసులు నమోదు చేస్తారనే ఆందోళనలో ఉన్నారని సమాచారం. కర్ణాటక లోకాయుక్తలో నమోదైన కేసులను పరిశీలించి వివరాలు తెలుసుకొని సీఎం సిద్ధరామయ్య పై ఈడీ అధికారులు కేసు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నారని సమాచారం. ముడా స్కామ్ కు సంబంధించి సీఎం సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతి, సీఎం బావ మల్లికార్జున స్వామి, సిద్ధరామయ్య బావకు భూమి విక్రయించిన ఆ భూమి మాజీ యజమాని దేవరాజ్ పైన ఇప్పటికే అధికారులు కేసులు నమోదు చేశారు.

కుప్పంలో కామిడీలు చేస్తున్న అధికారులు, సీఎం చెవిలో !!

తన సొంత నియోజక వర్గం కుప్పంలో జరిగిన అక్రమాలపై విచారణ చేస్తున్న అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారని తెలిసింది. కుప్పం గ్రామీణ అభివృద్దీకరణ (రెస్కో) అక్రమాలపై నమోదైన కేసులు అధికారులు తూతూ మంత్రంగా దర్యాప్తు చేస్తుండడంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిసింది. సీఎం సిద్ధరామయ్య పై విచారణ చేయడానికి లోకాయుక్త పోలీసులకు అనుమతి ఇస్తూ కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ఇటీవల ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతి, బావ మల్లికార్జున స్వామి, భూ యజమాని దేవరాజుపైన కేసులు నమోదు అయ్యాయి. దేవరాజ్ అనే వ్యక్తి మైసూర్ సిటీ వెలుపల 3.16 ఎకరాల భూమిని మల్లికార్జున స్వామికి చాలా సంవత్సరాల క్రితం విక్రయించారు. 2010లో మల్లికార్జున స్వామి ఆభూమిని సీఎంసీ సిద్ధరామయ్య భార్య పార్వతికి బహుమతిగా ఇచ్చారు. సీఎం సిద్దరామయ్య భార్య పార్వతి సోదరుడే మల్లికార్జున స్వామి. ఆ తర్వాత ఆ భూమిని ముడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ముడా అధికారులకు భూమి ఇచ్చిన తర్వాత 2021లో సిద్ధరామయ్య భార్య పార్వతి మైసూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా) నుండి 14 ఇంటి స్థలాలు తీసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. సీఎం సిద్ధరామయ్య ఆయన పలుకుబడి ఉపయోగించి ముడా నుండి 14 ఇంటి స్థలాలు ఆయన భార్య పార్వతి పేరుతో బదిలీ చేయించారని ఆరోపణలు ఉన్నాయి. సీఎం సిద్ధరామయ్యతో పాటు ఆయన కుటుంబ సభ్యుల మీద ఫిర్యాదు చేసిన వ్యక్తి ఇప్పుడు ఈడీ అధికారులకు కూడా ఫిర్యాదు చేశారు. సిద్ధరామయ్య సీఎం హెూదాలో ఉన్నందున లోకాయుక్త పోలీసులు కూడా ఈ కేసును సక్రమంగా దర్యాప్తు చేసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ విషయాలను పరిగణలోకి తీసుకున్న ఈడీ అధికారులు ఒకటి రెండు రోజుల్లో సీఎం సిద్ధరామయ్య, ఆయన కుటుంబ సభ్యుల పైన కేసు నమోదు చేసే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది. ముడా స్కామ్ లో తనపైన నమోదైన కేసులో విచారణ నిలిపివేయాలని సీఎం సిద్ధరామయ్య ఇటీవల కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. సీఎం సిద్ధరామయ్య పైన నమోదైన కేసుల విచారణ నిలిపివేయడానికి కర్ణాటక హైకోర్టు నిరాకరించింది. సెప్టెంబర్ 24వ తేదీన సీఎం సిద్ధరామయ్యపై నమోదైన కేసులు దర్యాప్తు చెయ్యడానికి కర్ణాటక హైకోర్టు లోకాయుక్తకు అనుమతి ఇచ్చింది. ఆనాటి ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ఝార?ండ్ సీఎం హేమంత్ సోరన్ పై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లే ఈడీ అధికారులు ఇప్పుడు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య పైన కూడా కేసులు నమోదు చేసే అవకాశం ఉందని సమాచారం.

## జపాన్ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి భట్టి ..



హైదరాబాద్ - వారం రోజుల అమెరికా పర్యటన తర్వాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మూడు రోజుల పర్యటనకు జపాన్ చేరుకున్నారు. సోమవారం మధ్యాహ్నం హానిడా విమానాశ్రయంలో దిగిన ఆయనకు భారత రాయబార కార్యాలయ ప్రతినిధులు అజయ్ సేథి, మధుసూదన్, అమన్ ఆకాష్ ఆయనకు స్వాగతం పలికారు. ఆయనతోపాటు రాష్ట్ర బృందం లో ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కే రామకృష్ణ రావు, ఇంధన శాఖ కార్యదర్శి డి. రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండి ఎన్ .బలరామ్ ఈ పర్యటన లో పాల్గొంటున్నారు. పర్యావరణహిత పరిశ్రమలు, అత్యాధునిక మైనింగ్ సంబంధిత టెక్నాలజీ, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ల ఏర్పాటు తదితర అంశాల పరిశీలనకై ఈ బృందం జపాన్ లోని పలు ప్రముఖ పరిశ్రమలను సందర్శించడంతోపాటు వివిధ దిగ్గజ కంపెనీలతో సమావేశాలు నిర్వహించనున్నది. అభివృద్ధి పథంలో ముందుకు పోతున్న తెలంగాణ రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్తు పరిశ్రమలకు తోడ్పాటు, వివిధ పరిశ్రమల్లో భాగస్వామ్యం వంటి అంశాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆ దేశ ప్రముఖ కంపెనీల, పారిశ్రామికవేత్తలతో చర్చించనున్నారు. ఇక ఈ పర్యటనలో భారత రాయబారి సిబి జార్జి ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి కి జపాన్ దేశంలో గల పరిశ్రమలు, తెలంగాణలో పెట్టుబడులకు, భాగస్వామ్య పరిశ్రమలకు గల అవకాశాలపై సంక్షిప్తంగా వివరించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి గౌరవార్థం భారత రాయబార కార్యాలయం ఏర్పాటు చేసిన ఇందులో భట్టి విక్రమార్క ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 1వ తేదీ ఉదయం పెట్టుబడులతో వచ్చే కంపెనీల తో రౌండ్ టేబుల్ సమావేశం , వివిధ పారిశ్రామిక వేత్తల తో విడివిడిగా సమావేశాలు, అదే రోజు సాయంత్రం యమాంషి గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ సందర్శన లో ఉప ముఖ్యమంత్రి పాల్గొంటారు. 2 వ తేదీన తోషిబా, కవాసాకి ,యాక్లహామ పరిశ్రమలను సందర్శిస్తారు. అదే రోజు రాత్రి ఒకాస చేరుకోని 3తేదీన పానాసోనిక్ హెడ్ క్వార్టర్స్ సందర్శిస్తారు.అనంతరం నాలుగో తేదీన రాష్ట్ర బృందం హైదరాబాద్ కు చేరుకోనుంది.

## దేవుడినైనా రాజకీయాలకు దూరంగా పెట్టండి





**అమరావతి,:** తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 'లడ్డూలో కల్తీ జరిగిందని నిర్ధారించారా? లడ్డూలను టెస్టింగ్‌కు పంపారా? కల్తీ జరిగిందని గుర్తించిన తర్వాత ఆ నెయ్యిని లడ్డూ తయారీలో వినియోగించారా అలా వినియోగించినట్లు ఆధారాలు లేవు. విచారణ జరగకుండానే లడ్డూ కల్తీ జరిగిందని ప్రకటన చేయడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోంది' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తిరుమల లడ్డూ కల్తీ జరిగిందన్న రిపోర్టుపై సెకండ్ ఒపీనియన్ తీసుకున్నారా? అని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. 'మైసూర్/ ఘజియాబాద్ ల్యాబ్‌ల నుంచి ఎందుకు ఒపీనియన్ తీసుకోలేదు? ఇతర సప్లయర్ల నుంచి శాంపిల్స్ ఎందుకు సేకరించలేదు? ముందుగానే పరీక్షలకు ఎందుకు పంపలేదు? కల్తీ జరిగినట్లు సాక్ష్యాలు చూపండి. దేవుడినైనా రాజకీయాలకు దూరంగా పెట్టండి' అంటూ కీలక వ్యాఖ్యలు చేసింది. తిరుమల నెయ్యి కల్తీ వ్యవహారంలో సీఎం చంద్రబాబు, టీటీడీ ప్రకటనలపై స్పష్టత ఇవ్వాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'నెయ్యిలో మీరు చెప్పిన అవశేషాలు ఉన్నాయా? సెప్టెంబర్ 18 నాటి సీఎం ప్రకటనకు ఆధారం లేదు. ఆ నెయ్యి వాడలేదని టీటీడీ చెబుతోంది' అని సుప్రీం తెలిపింది. అయితే గతంలో ఇదే కాంట్రాక్టర్ 4ట్యాంకర్ల నెయ్యి సరఫరా చేశారని, కల్తీ నెయ్యి వినియోగం జరిగిందని భావిస్తున్నామని ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టుకి తెలిపారు.

## మహిళలను వ్యక్తిగతంగా అవమానించడం సరికాదు



హైదరాబాద్: మహిళా మంత్రిని అని కూడా చూడకుండా అవమానిస్తూ తనపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. భారాస సోషల్ మీడియా శ్రేణులు దారుణమైన పోస్టులు పెట్టాయని అన్నారు. అధికారం కోల్పోయిన బాధలో భారాస నేతలు ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదని, కవితపట్ల ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే.. కేటీఆర్ సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. డబ్బులిచ్చి మహిళలను ట్రోల్ చేయించడం సరికాదని హెచ్చరించారు. "మొదట్నుంచి మహిళలను కేటీఆర్ దారుణంగా అవమానిస్తున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తే.. బస్సుల్లో డిస్కో డ్యాన్స్ చేస్తున్నారని అవమానించారు. చేనేత కార్మికులకు కేటీఆర్, భారాస ప్రభుత్వం చేసిందేమీ లేదు. ప్రభుత్వ విధానాల పరంగా ఎన్ని విమర్శలు చేసినా తట్టుకుంటాం. మహిళను వ్యక్తిగతంగా అవమానించడం సరికాదు." అని కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు.

## అమిత్‌షా మణిపూర్, కులగణనపై దృష్టి సారించాలి



న్యూఢిల్లీ : దేశంలో తీవ్ర అంశాలైన మణిపూర్, కులగణనపైన దృష్టి సారించాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాకు సూచించారు. పట్టణాల్లోని సెప్టిక్ ట్యాంకులు, మురుగు కాల్వలను శుభ్రపరిచే కార్మికుల్లో 92 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబిసి వర్గాలకు చెందినవారేని ప్రభుత్వ విడుదల చేసిన తాజా సర్వే నివేదిక తెలిపింది. ఈ సర్వే గురించి సోమవారం ఎక్స్ వేదికగా ఖర్గే ప్రస్తావించారు. పట్టణ మురుగు కాల్వలు, సెప్టిక్ ట్యాంక్‌లను శుభ్రపరిచే కార్మికుల్లో 92 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబిలకు చెందినవారేనని మీ ప్రభుత్వం చేపట్టిన సర్వే చెబుతోంది. మణిపూర్, జనగణన, కులగణన వంటి తీవ్రమైన అంశాలపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దృష్టి పెట్టాలి అన్నారు. బిజెపి కులగణనకు వ్యతిరేకమని, కులగణన చేపడితే ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, ఇడబ్ల్యుఎస్ ఇతర తరగతుల వారు ఏ పని ద్వారా జీవనోపాధి పొందుతున్నారో, వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులు ఏమిటో, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందుతున్నారో దేశమంతా తెలుస్తుంది. అందుకే బిజెపి ఈ అంశాలను పట్టించుకోవడంలేదని ఖర్గే విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కులగణనకు కట్టుబడి ఉందని ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాగా, ఆదివారం జమ్మూకాశ్మీర్‌లో కథువాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఖర్గే స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. అయినప్పటికీ ఆయన మోడీని గద్దె దించేవరకు తాను చనిపోనని చెప్పారు. ఖర్గే వ్యాఖ్యలపై హెూంమంత్రి అమిత్‌షా మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు అవమాకర వ్యాఖ్యలు చేశారంటూ విమర్శించారు.

## పవన్ కల్యాణ్ మాటలను సమర్థిస్తున్నా



అమరావతి: హిందూ ధర్మం ప్రమాదంలో ఉందనడానికి లడ్డూ అంశం క్లైమాక్స్ లాంటిదని జనసేన జాతీయ కార్యదర్శి నాగబాబు అన్నారు. సనాతన ధర్మం బతకడం నేర్పించిందని, దానికి అన్యాయం జరుగుతోందనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారని తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. " పవన్ కల్యాణ్ మాటలను పూర్తిగా సమర్థిస్తున్నా. హిందూ దేవాలయాలు, ధార్మిక మండళ్లు హిందువులే నిర్వహించాలి. ప్రభుత్వాల నిర్ణయాలు కోట్లాది మంది హిందువులపై ప్రభావం చూపుతున్నాయనేదే పవన్ కల్యాణ్ బాధ. అన్ని మతాలతో కలిసి ఉండే వ్యక్తి పవన్ కల్యాణ్. హిందూ ధర్మ రక్షణ మండలి ఏర్పాటు చేయాల్సిన అవసరముంది." అని అన్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, దోషులెవరున్నా బయటకు వస్తారని తెలిపారు. వైకాపా నాయకులు చేస్తున్న విమర్శలకు సమాధానాలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.

# మహాత్ముడి 'వీలునామా'



గాంధీజీ పిలుపు మేరకు 'డు ఆర్ డై' నినాదంతో 1942 ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమం ఆరంభమైంది. గాంధీ కస్తూర్బాలను పూనాలోని ఆగాఖాన్ ప్యాలెస్‌లో బ్రిటిష్ ప్రభుత్వం నిర్బంధంలో ఉంచింది. గాంధీకి వరుసకు మనవరాలైన 14 ఏళ్ల మనుబెహన్ గాంధీని కూడా ఉద్యమంలో పాల్గొన్నందుకు నాగపూర్ జైల్లో బందీగా ఉంచారు. ఆ తర్వాత తొమ్మిది నెలలకు కస్తూర్బా అనారోగ్యం కారణంగా ఆమెకు సపర్యలు చేయడానికి ప్రభుత్వం మనుబెహన్‌ను కూడా ఆగాఖాన్ ప్యాలెస్‌కు తరలించింది. కస్తూర్బా మరణం తర్వాత, కొంతకాలం సేవాగ్రాంలో ఉన్న మనుబెహెన్, ఆ తరువాత కొద్దికాలం చదువు నిమిత్తం వేరే ప్రాంతాలకు వెళ్ళి తిరిగి గాంధీని చేరుకున్నది. అప్పుడు ఆయన బీహార్‌లోని నోవాఖలిలో మతకలహపు మారణహెూమాన్ని ఆర్పివేసే కార్యక్రమంలో తలమునకలై ఉన్నారు. ఆయనకు నీడలా వెన్నంటి ఉండి సపర్యలు చేసింది మనుబెహన్. 1948లో గాంధీజీ హత్యచేయబడిన మరుసటిరోజు వరకు ప్రతిరోజూ ఆయన దినచర్యలను, వివిధ అంశాలపై గాంధీ ఆలోచనలను మనుబెహన్ అక్షరబద్ధం చేసింది. ఆ డైరీలు గాంధీజీ 'వీలునామా' వలె తనకు మార్గదర్శకంగా ఊన్నాయని 'బాపు -మై మదర్' అనే తన పుస్తకంలో పేర్కొన్నది. అవి గాంధీజీ స్వభావం, కార్యక్రమాలను ప్రతిఫలిస్తాయని ముందుమాట రాసిన ప్రముఖ గాంధేయవాది కె.జి.మష్రువాలా అభిప్రాయపడ్డారు. ప్రజల సంపదను ఒక వ్యక్తి స్వప్రయోజనాలకు వాడుకోవడం హింసాత్మకమైనదని బాపు అభిప్రాయం. 1947లో వైస్రాయిగా ఢిల్లీ వచ్చిన మౌంట్ బాటన్ గాంధీతో సమావేశానికై ఆహ్వానం పంపాడు. ఆ మేరకు, ప్రభుత్వాధికారులు గాంధీజీ ఢిల్లీ చేరుకోవడానికి విమానప్రయాణపు ఏర్పాట్లుచేశారు. కానీ గాంధీజీ దానిని తిరస్కరించి రైలు ప్రయాణానికి ఒప్పుకున్నారు. మూడవతరగతి ప్రయాణపు ఏర్పాట్లను ఆయన మనుబెహన్‌కు అప్పగించాడు. కానీ సౌకర్యం కోసం ఆమె రెండు పెట్టెలను ఎన్నుకొన్నది. దానికి మనుపై ఆగ్రహించిన బాపు ఒక పెట్టెను ఖాళీచేయించి వేలాడుతూ ప్రయాణంచేస్తున్న ఇతర ప్రయాణికుల కోసం వాడవలసిందని స్టేషన్ అధికారిని కోరారు. మొదట ఆ అధికారి ఒప్పుకోలేదు. 'మనకు అవసరం లేని దానిని వాడడం హింసాత్మకమైనది. తనకు లభించిన ఒక అదనపు హక్కును ఈ అమ్మాయి దుర్వినియోగం చేయడాన్ని సమర్థించి ఆమెను చెడగొడతారా?' అంటూ అతన్ని మందలించి, సరేననిపించారు గాంధీ. నోవాఖలి యాత్రలో భాగంగా ఒకరోజు బయలుదేరవలసిన సమయానికి ఐదు నిమిషాలు ఆలస్యం చేసినందుకు మనుబెహన్‌ను గాంధీజీ చీవాట్లుపెట్టారు. 'నువ్వు 500 మందివి... ఐదు నిమిషాలు దొంగలించావు. దీనిని భరించలేను. నేను వెళుతున్నాను. నువ్వు నా వెనక వచ్చేయి. నేను బయలుదేరే సమయం 7 గంటలని ప్రజలకు చెప్పినప్పుడు, రెండు సెకండ్లు ఆలస్యమయినా అది నాకు బాధ కలిగిస్తుంది.'. నోవాఖలి పర్యటనలోనే మరొకరోజు ఒక ఊరు నుండి మరొక ఊరుకు వెళ్లే క్రమంలో గాంధీజీ స్నానం చేసేపుడు ఒళ్ళు రుద్దుకునేందుకు వాడే ఒక గరుకు రాయిని మనుబెహన్ మరచిపోయింది. అందుకు శిక్షగా ఆమెను ఒంటరిగా ఆ ఊరికి తిరిగివెళ్లి ఆ రాయిని తీసుకురావాలని ఆజ్ఞాపించారు. ఆ విషయాన్ని వివరిస్తూ ఆమె రాసిన కథనం ఆసక్తికరంగా ఉంటుంది: 'అవసరమైన ప్రతిదాని పట్ల ఎంత శ్రద్ధగా ఉండాలనే పాఠం ఇవాళ నువ్వు నేర్చుకున్నావు. ఇలాంటి రాళ్లు ఎన్ని కావాలనుకున్నా దొరుకుతాయి కదా అని అశ్రద్ధ కూడదు' అంటూ గాంధీజీ తనను మెచ్చుకున్నట్లు ఆమె రాసింది. 'బాపూ, ఇంత పిసినారిగా ఎందుకు ఉండాలి?' అని హాస్యంగా ఒకసారి మనుబెహన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఓ చిన్న గుడ్డ ముక్కను లేదా కొన్ని చుక్కల కిరసనాయిల్‌ను కూడా ఎలా పొదుపు చేయాలో, ఆ పొదుపు మనకు ఎలా లాభిస్తుందో అనే విషయాన్ని ఆయన వివరించిన తీరును ఉటంకిస్తూ బాపు ఒక గొప్ప బోధకుడు అని ఆమె వ్యాఖ్యానించింది. మరొకరోజు మలమూత్రాదులు ఉన్న దారిని శుభ్రం చేసి, గాంధీజీ తన సిద్ధాంతాల పట్ల ఎంత ఆచరణాత్మకంగా ఉండేవారో మను మనకు తెలియజేస్తుంది. 'ఆకలి అయినప్పుడు అన్నం తింటే ఎలా తృప్తిగా ఉంటుందో, అలాగే ఈ పారిశుధ్యపు పని నాకు అంతులేని సంతోషాన్ని ఇస్తుంది' అని ఆ సందర్భంగా గాంధీ అన్నారు. నోవాఖలి యాత్రలో బాపు క్యాంపు నిర్వహణ చూసుకునే సతీష్‌బాబు తయారుచేసిన 'టెంట్'ను రాజభవనం లాగ ఉందని, అందువల్ల దానిని తాను వాడనని, మరోలాగా వాడుకోమని ఓ ఊరిలో వదలి వేశాడు గాంధీ. అదే సందర్భంలో తాను చెప్పులు వాడకూడదని నిర్ణయం తీసుకున్నారు. 'గుళ్ళు, మసీదులు, చర్చిలు లాంటి పవిత్ర స్థలాలకు వెళ్ళినప్పుడు మనం చెప్పులు బయటే వదిలి లోనికివెళ్తాం. నేను దరిద్ర నారాయణుని దర్శనానికి వెళుతున్నాను. నేను కలుసుకోబోతున్నవారి కుటుంబ సభ్యులు లూటీ చేయబడ్డారు. అమాయక స్త్రీలు, పిల్లలు ఊచకోతకు గురయ్యారు. వాళ్ళ నగ్న శరీరాలపైన కప్పుకోవడానికి సరైన గుడ్డలు లేవు. అలాంటి నేలపైన వాళ్లను కలవడం నా మటుకు నాకు ఓ పవిత్ర యాత్ర కాబట్టి చెప్పులు వేసుకోవడం ఎలా వీలవుతుంది?' మరొక సంఘటనలో, తనకు స్వాగతం చెప్పడానికి ఊరంతటిని పూలతో అలంకరించిన ఆ గ్రామస్థుడైన కాంగ్రెస్ కార్యకర్తపై ఆయన కోపం చేశాడు: 'ఈ ఊళ్ళో డబ్బు ఎక్కువైనట్లుంది. లేకపోతే ఇంత కష్టసమయంలో ఈ అలంకరణ గురించి మీరు ఆలోచించేవారు కాదు. అంతేగాక నువ్వు ఒక కాంగ్రెస్ కార్యకర్తవు. జైలుకు వెళ్లావు, ఈ చిన్న ఖద్దరు ధోతీ ధరిస్తావు. అయినా కూడా ఈ విదేశీ దారాలు, రిబ్బన్లు వాడావు. ఇవాళ ప్రజాసేవకులుగా గుర్తింపబడినవారు ఒకవేళ రేపు గౌరవప్రదమైన స్థానాలు అలంకరిస్తే, ఇలాగే ఖరీదైన పూలమాలలు ఇవ్వడం, తీసుకోవడం చేస్తారా?' వెంటనే గ్రామస్తులు ఆ అలంకరణలను తొలగించి, ఆ తర్వాత వాటిలోని దారాలను బట్టను నేసేందుకు వినియోగించారు. 14 ఆగస్టు 1947 అర్ధరాత్రి దేశమంతా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకుంటున్న సమయంలో, కలకత్తాలో బస చేసి ఉన్న గాంధీజీ వద్దకు వచ్చిన కొందరు నాయకులను ఉద్దేశించి ఆయన కొన్ని విషయాలు చెప్పారు. 'చూడండి! ఈ రోజు నుండి మీరంతా ముళ్ళ కిరీటాలు ధరించవలసి ఉంటుంది. ఇవాళ ఎంత నిరాడంబరంగా ఉన్నారో, రేపు అధికారం వచ్చిన తర్వాత కూడా అలాగే ఉండాలి. విలాసాలకు, ఆడంబరాలకు లోనుకాకండి. నిరాడంబరత, అణకువ, అహింస, సహనంతో ప్రజలకు మార్గదర్శకులుగా నిలవండి. పల్లెటూర్లను బాగు చేయండి. మీకు అసలైన పరీక్ష ఇప్పుడు మొదలవుతోంది. ఇన్నాళ్ల బ్రిటిష్ పాలనలో మీకు పరీక్ష లేదు, కానీ ఈ రోజు నుండి వరుస పరీక్షలు మొదలవుతాయి'. అలాగే, 'ఎవరైనా మనకు స్వపరిపాలన, మంచి పరిపాలన మనదేశానికి తేగలరు అంటే... అది కేవలం మన స్త్రీలే అని నేను ఘంటాపదంగా చెప్తున్నాను' అని ఒక సందర్భంలో స్త్రీల గురించి బాపూజీ ఎంతో విలువైన వ్యాఖ్య చేశారట. మనుబెహన్ తన 'బాపు -మై మదర్'లో 14 అంశాలుగా ప్రచురించబడిన వ్యాసాలు 'భావ్‌నగర్ సమాచార్' అనే గుజరాతీ వారపత్రికలో ధారావాహికగా వెలువడ్డాయి. ఆమె జీవించి ఉన్న రోజుల్లోనే అవి పుస్తక రూపంలో ప్రచురితమైనాయి. గుజరాతీలో రాసిన ఆ పుస్తకాన్ని ఆమె మిత్రురాలు చిత్రాదేశాయ్ ఇంగ్లీష్‌లోకి అనువదించింది. ఆమె రాసిన డైరీలు మాత్రం ఆమె మరణం (1969) తర్వాత చాలాకాలానికి లభించడంచేత 2019లో ముద్రించబడ్డాయి. అక్టోబర్ 2 గాంధీజీ జన్మదినం. అయితే, పంచాంగం ప్రకారం భాద్రపద మాసం శుక్లపక్షం ద్వాదశి రోజున కూడా ఆయన జన్మదినాన్ని జరుపుకునేవారట.

# చంద్రబాబుపై సుప్రీం వ్యాఖ్యలపై మాజీమంత్రి రోజా రియాక్షన్!



**అమరావతి,:** తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ వివాదం పైన నేడు సుప్రీంకోర్టులో విచారణలో సుప్రీం ధర్మాసనం చంద్రబాబుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది . తిరుమల లడ్డు వ్యవహారంలో చంద్రబాబు చేసిన ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి బిజెపి మాజీ ఎంపీ సుబ్రమణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్ లపై విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం ఈరోజు కీలక వ్యాఖ్యలు చేసింది.

### చంద్రబాబుకి సుప్రీం చివాట్లు

దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని, చంద్రబాబు తన వ్యాఖ్యలతో కోట్లాదిమంది భక్తుల మనోభావాలను గాయపరిచారని సుప్రీం ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది. నెయ్యి కల్తీ జరిగిందని సాక్ష్యం ఉందా? నెయ్యి కల్తీ పైన సెకండ్ ఒపీనియన్ తీసుకున్నారా? అంటూ సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. జూలైలో రిపోర్టు వస్తే సెప్టెంబర్ లో చెప్పారు ఎందుకు అంటూ ప్రశ్నించిన సుప్రీంకోర్టు కనీసం దేవుడినైనా రాజకీయాలకు దూరంగా పెట్టాలని చివాట్లు పెట్టింది.

### సుప్రీం వ్యాఖ్యలపై స్పందించిన రోజా

అక్టోబర్ మూడవ తేదీ వరకు ఈ కేసును వాయిదా వేసింది. ఇక సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో మాజీ మంత్రి రోజా స్పందించారు చంద్రబాబు పూర్తిగా తన స్వలాభం కోసం పవిత్రమైన తిరుపతి లడ్డు మీద నింద వేసి ఈరోజు శ్రీవారి భక్తులందరి మనోభిప్రాయాలను దెబ్బతీశారని, మళ్ళీ ఆ భక్తుల మనోభావాలను పునరుద్ధరించాలని దానికి సుప్రీంకోర్టు కలుగజేసుకొని కేసును స్వీకరించటం జరిగిందని పేర్కొన్నారు.

### చంద్రబాబు టార్గెట్ కేవలం జగన్

ఈ కేసులో సుప్రీంకోర్టు డైరెక్ట్ గా విచారణ జరిపితే చంద్రబాబు నాయుడు అండ్ కో యొక్క అబద్ధాలు కచ్చితంగా బయటకు వస్తాయని మాజీ మంత్రి రోజా పేర్కొన్నారు. ఒక సీఎం స్థాయిలో తప్పు జరిగిందా లేదా అన్నది విచారణ జరపకుండా ఎటువంటి సాక్షాధారాలు లేకుండా కేవలం జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసి ఆయన మీద నింద వెయ్యాలి, ఆయనను హిందువులకు దూరం చేయాలి అన్న ఉద్దేశంతోనే చంద్రబాబు వ్యాఖ్యలు చేశారన్నారు.

### చంద్రబాబు వేసిన సిట్ పై రోజా అభిప్రాయం ఇదే

ఈరోజు సుప్రీంకోర్టు కేసును తీసుకునే వరకు హడావిడిగా సిట్ వేసి విచారణ జరిపిస్తున్నారని ఉన్నత స్థాయి విచారణ జరిగితే తాను చెప్పిన అబద్ధం బయటపడుతుంది అన్న భయంతో చంద్రబాబు సిట్ వేశారని రోజా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక చంద్రబాబు వేసిన సిట్ అధికారులు చంద్రబాబు చేసిన ప్రకటనకే లోబడి వారు కూడా అబద్ధాలు మాట్లాడుతారని నిజాలు చెప్పరని మాజీ మంత్రి రోజా అభిప్రాయపడ్డారు.

సీబీఐ విచారణ జరిగితే అన్నీ బయటకు వస్తాయన్న రోజా చంద్రబాబు వేసిన సిట్ సిట్ అండ్ స్టాండ్ కు తప్ప దేనికి పనికిరాదని అర్థమైందని ఆమె అన్నారు. అందుకే తాము మొదటి నుంచి సుప్రీంకోర్టులో విచారణ జరగాలని, సిబీఐ విచారణ జరగాలని డిమాండ్ చేశామని, అదే గనక జరిగితే చంద్రబాబు నాయుడు అండ్ కో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు చేసిన ప్రయత్నం బయటకు వస్తుందని, అందరికీ బుద్ధి చెప్పే అవకాశం దొరుకుతుందని రోజా అభిప్రాయపడ్డారు.

### సిబిఐకి అప్పగించి సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో విచారణ చెయ్యాలన్న రోజా

ఈరోజు విచారణ ప్రారంభమైంది కాబట్టి ఈ కేసు విచారణను సిబిఐకి అప్పగించి సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో విచారణ జరిగితే ఖచ్చితంగా హిందువుల మనోభావాలను గౌరవించిన వాళ్ళమవుతామని, లేకపోతే చంద్రబాబు నాయుడు వేసిన ఈ నింద పవిత్రమైన లడ్డుని తినాలా వద్దా? దీంట్లో ఏం కలిసిందో ఏమో అన్న అనుమానాలను భక్తులకు కలిగిస్తుందని రోజా అన్నారు.

### సుప్రీం ధర్మాసనం కలుగజేసుకోవాలి

తిరుమలకు వచ్చిన వారు తిరుపతి లడ్డు తినకుండా వెళ్ళిపోతుంటే తిరుపతి అమ్మాయిగా నాకు చాలా బాధేస్తుందని రోజా వ్యాఖ్యానించారు. తిరుమల లడ్డు వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ వ్యవహరించిన తీరుపై సుప్రీంకోర్టు సీరియస్ అయిన అంశాన్ని స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. చంద్రబాబు కను సన్నలలో ఏర్పాటు చేసిన సిట్ పై తమకు ఏమాత్రం నమ్మకం లేదని ఈ కేసులో సుప్రీంకోర్టు కలుగజేసుకోవాలని కోరుతున్నానని మాజీ మంత్రి రోజా సుప్రీం ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు.